ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★ Telephone : 4343

REGD No 201410 కె. బుచ్చయ్య REGD. No 175127
చుట్టలు
శ్రేష్ఠమైన నూజివీడు పొగాకులో అనుభవగ్నులైన పనివారలచే తయారు చేయబడిన ఉత్తమ శ్రేణికి చెందిన ఈ చుట్టలు మీ ఉమ్మని విస్తారంగ పోషకుల జీర్ణ శక్తి పొడుపుడు గలవు.
కె. బుచ్చయ్య
కె. బుచ్చయ్య

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121400

తప్పిపోయినాడు
పేరు : సదానంద సదాయి కృష్ణ
నీవు జాక్ గురించి బాధపడవద్దు. వెంటనే ఇంటికి రావలయును. దాని విషయం చేయడం చూచుకుంటాము. నీ లాభ కొరకు ఎదురు చూచే నీ అన్నయ్య—
సదానంద సదాయి,
నీ శ్రేయోభిలాషి —
భీమశెట్టి అప్పారావు.

సంపుటి 10 :: సంచిక 204 | విజయవాడ, జనవరి 28, 1970 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

యావద్భారతంలో వైభవోపేతంగా రిపబ్లిక్ దినోత్సవాలు

వివిధ పట్టణాలలో సభలు, ఊరేగింపులు, పతాకావిష్కరణలు

హైదరాబాద్, పంజాబ్, మణిపూర్ ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు, వేడుకల బహిష్కరణ

ఢిల్లీలో రాష్ట్రపతి సమక్షంలో సైనిక విన్యాసాలు

న్యూఢిల్లీ, జనవరి 27—

భారత జాతి 20 వ రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న మొత్తం దేశంలో వైభవోపేతంగా జరిగినవి. ప్రభాత భేరీలు, పెరేడ్స్, దేశ అభివృద్ధి కార్యక్రమాలను చూపే ప్రదర్శనలతో సంతోష సంరంభాలమధ్య రిపబ్లిక్ దిన వేడుకలు వాడ వాడలా జరిగాయి.

భారత రాజధానిలో రాష్ట్రపతి సమక్షంలో జరిగిన బ్రహ్మాండమైన సైనిక రవాళులో టాంకులతో సహా వివిధ సైనిక విభాగాలు పాల్గొన్నాయి.

దేశంలో కొన్ని ప్రాంతాలలో కొట్లాటలు, వేడుకల బహిష్కరణ, జాతీయ పతాకాన్ని చింపివేయడంవంటి విషాద సంఘటనలు కొన్ని జరిగినప్పటికి దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

ప్రతిసంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఈ ఉత్సవాలకు కేంద్ర స్థానం ఢిల్లీ. దేశ సాంస్కృతిక వైభవాన్ని, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని సూచించే పెక్కు కార్యక్రమాలు జరిగాయి.

రక్షణదళాల సభ్యులను, పోలీసులను అగ్నిమాపకదళ సిబ్బందిని, జాతికి విశిష్ట సేవ చేసిన ఇతరులను పెక్కుమందిని ఈ సారి కూడా గౌరవించారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రైతులకు ఒక సమున్నతగౌరవం అందజేసింది. ఆ రాష్ట్ర ప్రజలు రిపబ్లిక్ దినాన్ని 'కిసాన్ దినం'గా జరుపుకున్నారు. తమతమ భూములు రెక్కలనుతెలుపుతున్న 'పాస్ బుక్'లను రైతులకు పంచిపెట్టారు.

రాష్ట్రంలో నిన్న మరొక ముఖ్యవిశేషం అలహాబాద్ వద్ద 'త్రివేణి' ఎక్స్‌ప్రెస్ రైలుప్రారంభోత్సవం చేయడం.

కేరళ గవర్నర్‌చే రిపబ్లిక్ దిన సందేశంలో వెలిబుచ్చినట్టుగా దేశమంతటా శాంతి వాతావరణ్ని వాంఛ ప్రతిబింబించింది.

మనము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రజలు పరిష్కరించడానికి వీలుగా దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొనడం అవసరమని కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథన్ సూచించారు.

అనవసరమైన అంతఃకలహాలతోమనశక్తి, సామర్థ్యాలను వ్యర్థపరచకుండా జాతిసమైక్యతను నిలబెట్టడానికి దానిని వినియోగించాలని భోపాల్‌లో గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో పెట్రో కెమికల్ ఫ్యాక్టరీ, కాగితం ఉత్పత్తిఫ్యాక్టరీ, మరొక ఆయిల్ రిఫైనరీసంస్థ నెలకొల్పడానికి కేంద్రం సంసిద్ధత వ్యక్తంచేయడం ప్రముఖ విశేషమని షిల్లాంగ్‌లో అస్సాం, నాగభూమి గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ వివరించారు.

(మిగతా 2 వ పేజీలో)

సిలిగురి వద్ద 30 మంది దుర్మరణం

కొండ చరియ కూలిన ఫలితంగా

సిలిగురి, జనవరి 27 — కాలింపాంగ్ నుంచి 22 మైళ్ళ దూరంలో వున్న రిషి పంటెనవద్ద ఒక కొండ చరియ కూలి పడగా సరిహద్దు రోడ్ల సంస్థకు చెందిన 30 మంది మరణించినట్టు ఇక్కడకు అందిన అధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఇంతవరకు మట్టిలో కూరుకుపోయివున్న 27 శవాలను వెలికి తీశారు. ఇంకా నూరు శవాలు మట్టి అడుగున వున్నట్టు భావిస్తున్నారు.

డార్జిలింగ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. యస్. ట్రోకా, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. ఘటక్ ప్రమాదస్థలం సందర్శించారు.

సహాయ కార్యక్రమాలు శీఘ్రగతిని నడుస్తున్నాయి.

లోకంతీరు



"అన్ని రాష్ట్రాల టికెట్లు కొంటే, ఒక రాష్ట్రం ప్రయివేట్ అయినా రాకపోతుందా? అన్నీ కొనండి సార్!"

సంత్ ఫతేసింగ్‌కు గుండెనొప్పి

అమృతసర్, జనవరి 27— చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలని కోరుతూ నిన్న నిరాహారదీక్ష ప్రారంభించిన అకాలీదళ్ నాయకుడు శ్రీ సంత్ ఫతేసింగ్ నేడు గుండెనొప్పి వచ్చినట్టు చెప్పారు.

ఆయనను పరీక్షచేసినప్రభుత్వ వైద్యులు ఆయన పరిస్థితి మామూలుగా వున్నట్టు చెప్పారు.

గత 24 గంటలలోను సంత్‌ఫతేసింగ్ పది పార్లు మంచి నీరు త్రాగాడు.

వంట్ ఉల్లాసంగా వున్నట్టు అయనను చూసిన పత్రికలవారు చెప్పారు.

సంత్ ఫతేసింగ్ నిరశన దీక్ష ప్రారంభం

ఫిబ్రవరి 1 వ తేదీన ఆత్మాహుతి చేసుకొనగలనని అమృతసర్‌లో పునరుద్ఘాటన

చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనం చెస్తూ కేంద్రం ప్రకటించాలని శ్రీ గుర్నాంసింగ్ విజ్ఞప్తి

అమృతసర్, జనవరి 27 —

చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనం చేయాలని కోరుతూ అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ నిన్న ఉదయం ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిరాహారదీక్ష అనంతరం ఫిబ్రవరి 1వ తేదీన "ఆత్మాహుతి" చేసుకొనగలనని ఆయన ప్రకటించారు.

సువర్ణ దేవాలయం ఆవరణలోనే ఆయన నిరాహారదీక్ష జరుపుతున్నారు.

నిరాహారదీక్ష ప్రారంభించే ముందు ఆయన ఒక ప్రకటనచేస్తూ తన చర్య కేంద్రాన్ని బెదరించడానికి ఉద్దేశించినది కాదని అన్నారు.

దీన్ని కేంద్రం బెదరింపులో పడి పెట్టడం విచారకరమని, బెదరింపులో తనకు విశ్వాసంలేదని ఫతేసింగ్ పేర్కొన్నారు.

1966 లో లోక్‌సభ స్పీకర్ శ్రీ హుకుం సింగ్ ద్వారా తనకు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించినదని,అందువల్ల తాను ఈ నిరాహారదీక్ష ప్రారంభించానని సంత్‌ఫతేసింగ్ చెప్పాడు.

రిపబ్లిక్ ఉత్సవాలకు మంత్రుల బహిష్కరణ

సంత్‌ఫతేసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించడంతో రిపబ్లిక్ దినోత్సవాలను మంత్రులు బహిష్కరించారు.

నిరసన దినంగా పరిగణిస్తున్న అకాలీదళ్ కార్యకర్తలు రెండు చోట్ల రిపబ్లిక్ దినోత్సవాలు జరగకుండా నిరోధించడానికి ప్రయత్నం చేశారు.

మంత్రులందరు నల్లబ్యాడ్జీలు ధరించారు. పెద్దచోట్ల నల్లజెండాల ప్రదర్శనలు జరిగాయి. మరికొన్నిచోట్ల జాతీయ పతాకాలను క్రిందికి దింపి చించివేశారు.

గుర్నాంసింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 27— చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనంచేస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడు విజ్ఞప్తిచేశారు.

ఆయన నేటి ఉదయం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఇలా అన్నారు. "లేదిపోని ప్రతిష్ఠకు ప్రాణులాడి, సంత్‌ఫతేసింగ్ ఆత్మాహుతికి అవకాశమిచ్చిన పక్షంలో ఆ తర్వాత రాగల పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుంది."

అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్ష కాంగ్రెసు వైఖరి

రూపొందించుకొనడానికి ఫిబ్రవరి 5 న హైదరాబాద్‌లో ఎం.ఎల్.ఎ.ల సమావేశం

ఆంధ్రలో ఇప్పటికి 20 మందిపైగా శాసనసభ్యుల లేమ పార్టీలో చేరినట్టు శ్రీ ప్రగడ కోటయ్య వెల్లడి

చీరాల, జనవరి 27—

అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో అవలంబించవలసిన కార్యక్రమాన్ని రూపొందించుకొనడానికి ప్రతిపక్ష కాంగ్రెసు శాసన సభ్యులు ఫిబ్రవరి 5, 6 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశం కానున్నట్టు శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటించారు.

ఈ సమావేశానికి ఆలిండియా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య హాజరుకాగలరని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రకు చెందిన 20 మందికి పైగా కాంగ్రెసు శాసన సభ్యులు ప్రతిపక్షంలోకి మారుకోడానికి నిర్ణయించు కొన్నట్టు ఆయన తెలియజేశారు.

ఆంధ్రనుంచి మరి కొంతమంది సభ్యులు ప్రతిపక్షంలో చేరవచ్చునని, ప్రతిపక్షంగా గుర్తింపు లభించగలదని ఆశిస్తున్నామని శ్రీ కోటయ్య పేర్కొన్నారు.

ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకొని ప్రతిపక్షంగా వ్యవహరించగోరిన తెలంగాణా కాంగ్రెసు లెజిస్లేచర్‌కు తాము పూర్తి మద్దతు నివ్వగలమని ఆయన చెప్పారు.

వారికోర్కెల సాధనకు తాము పూర్తిగా సహాయ సహకారాలను అందచేయగలమని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ప్రజాస్వామ్య వ్యవస్థను సుస్థిరం చేయడానికి దేశంలోని కొన్ని ప్రాంతాలలో అరాచకానికి స్వస్తిచెప్పడానికి వారు చివరకు కాంగ్రెసులో చేరగలరక తాము ఆశిస్తున్నట్టు శ్రీ కోటయ్య వివరించారు.

పశ్చిమ బెంగాల్, కేరళవంటి రాష్ట్రాలలో అరాచక పరిస్థితులను అరికట్టడానికి ప్రజాస్వామ్య పక్షాలన్నీకలసి, సమష్టి కృషి చేయవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

దేశంలో ప్రజల ప్రాణాలు మరియు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రజాస్వామ్య పక్షాలపై కలదని శ్రీ ప్రగడ కోటయ్య తన ప్రకటనలో వివరించారు.

క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా జట్టుపై దక్షిణాఫ్రికా విజయం

న్యూఢిల్లీ, జనవరి 27— పోర్ట్‌లో జరిగిన క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా జట్టును దక్షిణాఫ్రికా 170 పరుగుల తేడాతో ఓడించినట్టు పి.టి.ఐ. నేడు తెలియజేసింది.

తుది స్కోర్ వివరాలు దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 382 రెండవ ఇన్నింగ్స్ 272.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 164, రెండవ ఇన్నింగ్స్ 280.

మమ్ములను విడిచివెళ్ళిన సహచరుడు

జననము: 17—2—1920



మరణము: 18—1—1970

డి. విశ్వనాథశర్మ

చూడు దశాబ్దాలుగా మీలో ఒకరై మా అందరికి ఆప్తులయిన శ్రీ శర్మగారు హఠాత్తుగా మమ్ములను విడి వెళ్ళిపోయారు

సాంఘిక సేవ లక్ష్య సాధనకోసం కృషిచేస్తున్న మీలో ఒకరుగా ఆయన మీ భావముల యాస కల్పన చేసి, శక్తి కొలది సహకరిస్తూ వచ్చారు.

50 సంవత్సరాల జీవితంలో పరిచయమయిన ప్రతి వ్యక్తిని పరమ ఆప్తులను చేసుకున్న స్నేహశీలి ఆయన. ధైర్యశాలి, సామర్థ్యం గల వ్యక్తి. నిరాడంబరుడు, నిగర్వి, వారి మృతి వారి స్నేహ ప్రపంచానికి తీరని లోటు. వారికి మా హృదయపూర్వకమయిన శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

సమయుగ సిలింస్,
శ్రీ సిలింస్,
అనిల్ ప్రధాన్ ప్రైవేట్ లిమిటెడ్.

1970 జనవరి 28 బుధవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర పుష్య బ॥ షష్ఠి
షష్ఠి: పూర్తి తా. 11-57
వర్జ్యం: ఉ॥ 7-08 నుంచి 8-50 వరకు

1970 జనవరి 29 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర పుష్య బ॥ సప్తమి
సప్తమి: ఉ॥ 7-34 తా. రా॥ 1-16
వర్జ్యం: ఉ॥ 8-23 నుంచి 10-04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అనైక్యసంఘటన

"దినదినగండం నూరేళ్ళాయువు" అని సామెత. పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పరిస్థితి ఈ సామెతవరెనే వున్నది.

ఎప్పటికప్పుడు మరి విచ్ఛిత్తి తప్పదని పించడం, తిరిగి సర్దుబాటుచేసుకుని కొన్నాళ్లు కొనసాగడం, ఇంతలో రచ్చకెక్కడం, మరల సర్దుకోవడం—ఇదీ ఫ్రంట్ ప్రభుత్వం తీరు.

మొన్నటి ఆదివారంనాడు సమావేశమైన యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు తమలో తమ విభేదాలను సర్దుబాటుచేసుకొని, ఐకమత్యంతో కొనసాగడానికే నిర్ణయించుకున్నవట. తమది నిజంగా ఐక్యసంఘటనేనని ప్రజలు భావించే విధంగా ప్రవర్తించడానికి నిశ్చయం చేసుకున్నవట.

ఇంతకు ముందు జరిగిన దాన్ని బట్టి ఈ నిర్ణయానికి వీసమైనా విలువ ఇవ్వడం సాధ్యమా అని సందేహం కలగక తప్పదు. ఫ్రంట్‌లో మార్క్సిస్టు పార్టీది పై చెయ్యి. ఒక పద్ధతి ప్రకారం రాష్ట్రంలో తన పలుకుబడిని, బలాన్ని పెంచుకొనడానికి అది యత్నిస్తున్నది. ఫ్రంట్‌లోని ఇతర పక్షాలను అణగద్రొక్కివేయడానికి చూస్తున్నది. దాని కార్యకర్తలకు, ఇతర పక్షాల కార్యకర్తలకు మొత్తం రాష్ట్రంలో ఘర్షణలు నిత్యకృత్యాలై పోయాయి. దౌర్జన్యకాండ సర్వసామాన్యమై పోయింది

శాంతి భద్రతలకు బాధ్యత వహించవలసిన హోం శాఖ మార్క్సిస్టు పార్టీ చేతిలోనే వున్నది. అందుచేతనే, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తన రాష్ట్రంలో నాగరిక ప్రభుత్వం లేదని బహిరంగంగా, ఒకసారి కాదు, పెక్కుసార్లు ప్రకటించారు. పరిస్థితి చక్కబరచడానికి, ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఆయన పార్టీ బంగ్లా కాంగ్రెసు సత్యాగ్రహాలను, నిరశనదీక్షలను సాగించింది. ఇంతేకాదు, మంత్రులు తనతో చెప్పకుండా శాఖలను మార్చుకుంటున్నారని, పోలీసు అధికారులు తన మాటను లక్ష్యపెట్టడం లేదని ముఖ్యమంత్రి తన నిరసన వెల్లడించారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుకు వాదప్రతివాదాలు జరిగాయి. ఈ తతంగమంతా కొన్ని నెలలుగా జరుగుతూ పశ్చిమ బెంగాల్‌లో నాగరిక ప్రభుత్వమే కాదు, అసలు ఏ ప్రభుత్వమైనా వున్నదా అని సందేహం కలిగించింది. అక్కడ పద్నాలుగు పార్టీలు అధికారంలో వున్నాయి. ఏ పార్టీ దారి ఆ పార్టీది. ఎవరి స్వార్థం వారిది. వారికి కావలసింది రాష్ట్ర ప్రజల సంక్షేమం కాదు, పరిపాలనా సౌష్ఠవంకాదు; అధికారాన్ని వినియోగించుకుని ఏ పార్టీకి ఆ పార్టీ బలపడడం.

ఈ పరిస్థితిలో ఆయా పార్టీలు మొన్న సమావేశమై తిరిగి ఐకమత్యాన్ని ఉద్ఘాటించడం హాస్యాస్పదం కాదా? ముఖ్యమంత్రికి తన అధికారా లేమిటో తెలియదు. తెలిసినా వాటిని ఏ విధంగా చెల్లించుకోవాలో తెలియదు. చెల్లించుకోవాలని ఆయన ఉబలాటపడినా ఆయన మాటను ఎవరూ లక్ష్యపెట్టడం లేదు, ఆయన అసెంబ్లీ ఆవరణలో అవమానం పొందుతుంటే చూస్తూ నిలబడే స్థితికి పోలీసులు దిగజారారు. తనకు అవమానం జరిగిందని వారితో వీరితో చెప్పుకొనడం మినహాగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఆయన పడిపోయారు. అయినప్పటికి ఇంకా ఫ్రంట్ ప్రభుత్వాన్ని కొనసాగించాలని ఆయన నిశ్చయించడం చూసి సవ్వారో జాలిపడారో తెలియడం లేదు.

ఫ్రంట్ విచ్ఛిన్నమైతే ఆ నింద తమ కెక్కడ చుట్టుకుంటుందోనని ఏ పార్టీకి ఆ పార్టీ భయపడుతున్నట్టున్నది. అందుకే ఫ్రంట్ ప్రభుత్వం కొనసాగాలని మొన్నటి సమావేశం నిర్ణయించినట్టుంది. కాని, నిజానికి అట్టి భయ అవసరం కాదా? కేరళలో ఫ్రంట్ విచ్ఛిన్నమైనా నాన్‌మార్క్సిస్టు ప్రభుత్వం ఏర్పడి నిరాక్షేపణీయంగా కొనసాగడం లేదా? పశ్చిమ బెంగాల్‌లో మాత్రం ఫ్రంట్ పార్టీలకు అట్టి భయం ఎందుకు కలగాలి? మార్క్సిస్టు పార్టీ లేకపోయినా బెంగాల్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడి నడవడానికి వీలున్నది కాదా?

ఇంతకూ, మొన్నటి తీర్మానం చేసిన పార్టీలు దాన్ని ఎన్నాళ్ళు పాటిస్తాయన్నది అనుమానం. ఆతీర్మానం చేసిన సమావేశం ముగియగానే సమావేశ భవనం వెలుపల చేరిన ప్రదర్శకులు కొందరు రైట్ కమ్యూనిస్టు పార్టీ పతాకాన్ని దగ్ధంచేసి, ఇద్దరు కార్యకర్తలను గాయపరచారట. ఈసంఘటనను ఐక్య ఫ్రంట్ పార్టీలు చేసిన ఐక్యతా తీర్మానానికి గడ్డిపోచ విలువ కూడా లేదని విదితం కావడం లేదా?

భిలాయ్‌లో మతకలహాలు

అయిదుగురి మృతి: పదిమందికి గాయాలు

భిలాయ్, జనవరి 27 — భిలాయ్ పట్టణంలోని దౌరియా కార్మిక క్యాంపులో నిన్న హఠాత్తుగా మతకలహాలు చెలరేగడంవల్ల అయిదుగురు వ్యక్తులు చనిపోయారు, మరి పదిమంది గాయపడ్డారు.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. పట్టణంలో వారం రోజులపాటు 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలను జిల్లా అధికారులు జారీచేశారు. పట్టణంలో పోలీసు దళాలను మోహరించారు.

సోమవారం 31 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆ ప్రాంతంలో ఇప్పుడు పరిస్థితిమామూలుగానే వుందని, దుర్గ్ అదుపులో వుందని జిల్లా అధికారులు పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ మామూలుగానే పని చేస్తున్నదని అధికారవర్గాలు తెలియజేశాయి.

శ్రీ గుర్నాంసింగ్‌తో పదాని చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 27— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి మధ్యాహ్నం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్‌తో చండీఘర్ సమస్యను గురించి చర్చించారు.

శ్రీ గుర్నాంసింగ్ 24 వ తేదీనుంచి రాజధానిలో వున్నారు. ప్రధాని విజ్ఞప్తిపై ఈ సమావేశం 15 నిమిషాలపాటు జరిగింది.

శ్రీ గుర్నాంసింగ్ చండీఘర్ పయనం

శ్రీ గుర్నాంసింగ్ నేడిక్కడ నుంచి బయలుదేరి చండీఘర్ వెళ్ళారు. ఆయన అక్కడి నుంచి రేపు అమృతసర్ వెళతారు.

సంత్‌ఫతేసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించడంతో అమృతసర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినదని ఆయన పత్రికల వారికి చెప్పారు. సంత్ నిరాహారదీక్ష జరిపినంతకాలం తాను అమృతసర్‌లో వుండగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

సెంట్రల్ ఎక్సైజు శాఖాధికారులకు ప్రశంసా పత్రాలు

న్యూఢిల్లీ, జనవరి 27— సెంట్రల్ ఎక్సైజు శాఖ ఇన్‌స్పెక్టర్లు శ్రీ కె. రమేష్ చంద్ర, శ్రీ వరదరాజులకు అసాధారణ కృషి చేసినందుకు వారిద్దరికి రాష్ట్రపతి ప్రశంసా పత్రాలు బహూకరించారు.

ఢిల్లీ సమీపంలో విమాన ప్రమాదం: ముగ్గురికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 27 —ఇక్కడిపాలం విమానాశ్రయానికి సుమారు మూడు మైళ్ళ దూరంలో నగర శివార్లలోని పొలంలో నేపాల్ రాయల్ విమానయాన సంస్థకు చెందిన విమానం నిన్న సాయంత్రం నేలకూలినప్పుడు, అందులో ప్రయాణంచేస్తున్న 18 మంది ప్రయాణీకులు సురక్షితంగా బయటపడ్డారు.

పాలం విమానాశ్రయానికి చేరడానికి కొద్ది నిమిషాలు ముందుగా ఇంజన్ చెడిపోయిందని తెలుస్తున్నది.

ఆ విమాన సిబ్బందిలోని అయిదుగురిలోను కెప్టెన్‌తోసహా ముగ్గురు గాయపడ్డారు.

29 న బీహార్ ఎస్. ఎస్. పి. లెజిస్లేచర్ పార్టీ సమావేశం

పాట్నా, జనవరి 27 బీహార్‌లో మంత్రివర్గం ఏర్పాటును గురించి చర్చించడానికి ఎస్. ఎస్. పి. లెజిస్లేచర్ పార్టి సమావేశం 29 వ తేదీన జరుగుతుంది.

ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీలలో చూడిన సంయుక్త విధాయక్‌దళాలతో ఎస్. ఎస్. పి. చేరిన పక్షంలో మెజారిటీ సభ్యులు శ్రీ రామానందతివారి నాయకత్వాన్ని బలపరచ టోరని ఇద్దరు ఎస్. ఎస్. పి. సభ్యులు శ్రీ భువనేశ్వరీదాస్, అనేవాలమహాలా స్పష్టం చేశారు.

మొత్తం దేశంలో ఆనందోత్సాహాలతో వైభవోపేతంగా రిపబ్లిక్ దినోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

ఏప్రిల్ ఒకటిన లవణరించనున్నమేహాలయ రాష్ట్రం శాంతియుతంగా ఉభయ పక్షాల సౌహార్ద దృష్టిలో పాలింపబడిందని అయన అన్నారు.

విభేదాలను విస్మరించి ప్రజలందరు సమైక్యంతో అభివృద్ధి సాధనకు కృషి చేయాలని బెంగుళూరులో మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర ఉద్బోధించారు.

సుసంపన్నము, సుశిక్షితము అయిన సమాజాన్ని సృష్టించడం కోసం జాతి తనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ ముందుకు మెలుకున్నదని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి తమ రిపబ్లిక్ దిన సందేశంలో పేర్కొన్నారు.

జమ్మూ-కాశ్మీర్ గవర్నర్ తమ సందేశంలో సరిహద్దులలో పైనికులు చేస్తున్న అవిరళసేవను ప్రస్తుతించారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పుండవలసిన ఆనందోత్సాహాలను కొంతవరకు కప్పివుచ్చే వార్తలు హైదరాబాద్, ఇంఫాల్ పండాబులోని కొన్ని ప్రాంతాలనుంచి వినవచ్చినవి. స్థానిక, రాజకీయ సమస్యలు ఈ ప్రాంతాలలో అవాంఛనీయ పరిస్థితులను సృష్టించి రిపబ్లిక్ దినోత్సవాలలో ఒక విషాదిరేఖను ప్రదర్శించాయి.

హైదరాబాద్‌లో ప్రత్యేక తెలంగాణా వాదులు ఉత్సవాలను బహిష్కరించగా ఇంఫాల్‌లో మణిపూర్‌కు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కోరుతున్న విద్యార్థులు దౌర్జన్య చర్యలకు దిగగా పైకి నికుపకాపిలా ఏర్పాటు చేయ వలసి వచ్చింది.

హిమాచల ప్రదేశ్‌లోని మండి వద్ద కొందరు ఉత్సవాలను బహిష్కరించారు.

శ్రీనగర్‌లో

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా శ్రీనగర్‌లో జరిగిన పెరేడ్‌లో జమ్మూ, కాశ్మీర్, పైనికులు, కాశ్మీర్ పోలీసులు హోంగార్డులు, సరిహద్దు ఫ్రదేశ్ దళాలు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ పెరేడ్‌లో పరిశ్రమల మంత్రి పీర్ గియాస్ ఉద్దీన్ గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సంవత్సరం పెరేడ్‌లో ఎన్. సి. సి. కాడెట్స్ పాల్గొనలేదు.

హిమాచల్ ప్రదేశ్

ఒక వైపున మంచు కురుస్తున్నప్పటికి, వందలాది సిమ్లా పౌరులు రిడ్జ్ మైదాన్‌లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొన్నారు.

హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. బి. సింగ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

మండి పట్టణం నుంచి అందిన వార్తలనుబట్టి అక్కడ రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించి, అస్తి పన్ను విధింపుపట్ల నిరసనగా హర్తాళ్ జరిపినట్టు తెలుస్తున్నది.

పంజాబులో అకాలీ కార్యకర్తల ప్రదర్శనలు

పంజాబ్‌లో రిపబ్లిక్ దినోత్సవాలతో పాటు అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ నిరాహారదీక్ష ప్రారంభమయింది. రాష్ట్రవ్యాపితంగా అకాలీ నాయకులు చండీఘర్ సమస్యపై "నిరసన దినం" పాటించి ప్రదర్శనలు జరిపారు.

పలు ప్రదేశాలలో అకాలీదళ్ కార్యకర్తలు, వారి అనుయాయులు రిపబ్లిక్ దినోత్సవాలకు అంతరాయం కల్పించడానికి ప్రయత్నించారు. కొన్ని చోట్ల ప్రదర్శనలు, ఘర్షణలు జరిపారు. అకాలీదళ్ పిలుపు ననుసరించి నిరసన దినం పాటించారు.

లూధియానాలో జరిగిన ప్రదర్శనల సందర్భంగా ఒక పోలీస్ మోటారు సెంటెండ్‌తో సహా 15 మంది పోలీసులు గాయపడ్డారు.

పాటియాలాలో టౌన్‌హాలువద్ద పతాకావిష్కరణ జరిగిన వెంటనే ఇదువుడు అకాలీలు జాతీయ పతాకాన్ని చింపివేసినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

జిల్లా కేంద్ర పట్టణాలలో రిపబ్లిక్ దినోత్సవాలకు అధ్యక్షత వహించవలసిన పంజాబు మంత్రులు సభలకు హాజరుకాలేదు.

అమృతసర్‌లో జరిగిన ప్రదర్శనలలో ఇతరులతోపాటు పంజాబ్ మంత్రివర్గంలోని అకాలీదళ్ సభ్యులుకూడా పాల్గొన్నారు.

అయితే, చండీఘర్ మాత్రం ప్రశాంతంగా వున్నది. అక్కడ రిపబ్లిక్ దినోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

గవర్నర్ పతాకావిష్కరణ చేస్తూ అహింస సహనభావాలను పెంపొందించుకోవాలని ప్రజలను ఉద్బోధించారు.

హరియానా

హరియానా అంతటా అత్యంత ఉల్లాసంతో రిపబ్లిక్ దిన ఉత్సవాలు జరుపుకొన్నారు.

జిల్లా కేంద్ర పట్టణాలలో కవాతు ప్రదర్శనలు జరిగాయి. హిస్సార్‌లో జరిగిన ఉత్సవంలో హరియానా గవర్నర్ శ్రీ బి. ఎస్. చక్రవర్తి పతాకావిష్కరణ చేశారు. ఆయన హరియానా దర్శన్ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు.

"కిసాన్" దినం

ఉత్తరప్రదేశ్ ప్రజలు రిపబ్లిక్ దినాన్ని "కిసాన్ దినం"గా జరుపుకొన్నారు. రాష్ట్ర రాజధానిలో జరిగిన ఉత్సవంలో గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రైతులకు "పాస్ బుక్"లు పంచిపెట్టారు.

రాజస్థాన్

జెయిపూర్‌లోని స్టేడియం గ్రౌండ్స్‌లో జరిగిన రిపబ్లిక్ దిన పెరేడ్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ హుకుంసింగ్ గౌరవవందనం స్వీకరించారు. పలాదిప్రజలు ఉత్సవాలను సందర్శించారు. అంతకుముందు గవర్నర్ పతాకావిష్కరణ జరిపారు.

రాష్ట్ర గవర్నర్ 13 మంది ప్రభుత్వోద్యోగులకు యోగ్యతా పత్రాలను సమర్పించారు.

గుజరాత్

గుజరాత్ అంతటా రిపబ్లిక్ దినోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. రాష్ట్ర రాజధానిలోగవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణన్ పతాకావిష్కరణ కావించి, గౌరవ వందనం స్వీకరించారు

అహమ్మదాబాద్‌లో జరిగిన కవాతు ప్రదర్శనలలో పోలీసులు, రిజర్వ్ పోలీసులు, ఎన్. సి. సి., హోంగార్డు, గ్రామ రక్షక దళ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోలీసు అధికారులకు గవర్నర్ పతకాలు బహూకరించారు.

మహారాష్ట్ర

బొంబాయిలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలు పతాకావిష్కరణ, కవాతు ప్రదర్శనలతో ప్రారంభమైనవి.

తాత్కాలిక గవర్నర్ శ్రీ ఎస్. పి. కొత్వాల్ గౌరవ వందనం స్వీకరించిన కవాతు ప్రదర్శనను ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ప్రభృతులు తిలకించారు. రాష్ట్ర మంతటా ఉత్సవాలు వైభవంగా జరిగినట్టు వార్తలు అందుతున్నాయి.

మధ్యప్రదేశ్

భోపాల్‌లో రిపబ్లిక్ దిన సందర్భంగా జరిగిన పెరేడ్‌లో రాష్ట్ర పోలీసులు, ఎన్. సి. సి. స్కౌట్స్, గైడ్స్ క్యాడెట్సు పాల్గొన్నారు. రాష్ట్రంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే శకటాల ప్రదర్శన కూడా జరిగింది. గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి పెరేడ్ వద్ద వందన స్వీకారం చేశారు.

ఒరిస్సా

భువనేశ్వర్‌లో బ్రహ్మాండమైన కవాతు ప్రదర్శనలు జరిగాయి.

ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఎస్. ఎస్. అన్సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించారు. గవర్నర్ పోలీస్ పతకాలను బహూకరించారు.

పశ్చిమబెంగాల్

కలకత్తాలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో వివిధ దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ధవాన్ స్వీకరించారు.

ఒక గంటకు పైగా జరిగిన పెరేడ్‌ను తిలకించినవారిలో ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జి ప్రభృతులు వున్నారు. —

ప్రజాసమూహంలో కొందరు ప్రముఖుల గ్యాలరీలోనికి చొరబడడంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది.

మణిపూర్

ఇంఫాల్‌లో ఉత్సవాలు అంతగా జరగలేదు. మణిపూర్‌కు ప్రత్యేకరాష్ట్రప్రతిపత్తి కోరుతున్నవిద్యార్థులు ఉత్సవాలకు హాజరుకాలేదు, లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కొల్లె పతాకాన్ని ఎగురవేశారు.

న్యూఢిల్లీలో

20 వ రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా జరిగిన పెరేడ్‌లో దేశ విదేశాలలో తయారయిన అధునాతన యుద్ధ పరికరాలను ప్రదర్శించడం ఒక విశేషం.

భారత దేశంలో తయారైన పైజయంత టాంకులతోపాటు రష్యా నుంచి దిగుమతి చేసుకున్న టి. 55 మధ్య తరహా టాంకులు, పి. టి. 76 యాంఫిబియస్ టాంకులు కూడా పెరేడ్‌లో పాల్గొన్నాయి.

అయితే ప్రతి సంవత్సరం మామూలుగా వుండే విమాన విన్యాసాలు ఈ సంవత్సరం వాతావరణం సరిలేనందున రద్దుచేశారు.

మొన్న సాయంత్రం కురిసిన భారీవర్షం తరువాత నిన్న ఉదయం ఆకాశం మేఘావృతమై వున్నప్పటికి అసంఖ్యాక ప్రజా పీఠం రిపబ్లిక్ దినవేడుకలు తిలకించడానికి తెల్లవారుజామున నుంచే పెరేడ్‌గ్రౌండ్స్‌కు చేరుకొనడం ప్రారంభించారు.

నన్నపాటి జల్లులు పడినట్లయితే తడవకుండావుండడానికి తగు ఏర్పాట్లతోనే ప్రజలు బయటకువచ్చారు. అయితే గంటన్నర కార్యక్రమం ముగిసేవరకు కూడా వాతావరణం చాలా ఉల్లాసంగా వున్నది.

అశ్వారూఢులైన అంగరక్షకులు వెంటరాగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆరు అశ్వములు పూన్చిన శకటంపై సైనిక వందనం స్వీకరించే వేదికవద్దకు విచ్చేశారు. ఆయన శకటంనుంచి దిగుతూవుండగా గౌరవ సూచకంగా 31 సార్లు పిరంగులు మ్రోగినవి. బ్యాండు బృందం జాతీయగీతం ఆలాపించింది.

వెంటనే ప్రధాని రాష్ట్రపతికి స్వాగతం చెప్పి, రక్షణ మంత్రిని రక్షణ శాఖ స్టేట్ మంత్రిని, డిప్యూటీ మంత్రిని, వివిధ దళాధిపతులను ఆయనకు పరిచయం చేశారు.

ప్రత్యేకంగా జరిగిన ఉత్సవంలో రాష్ట్రపతి (శ్రీ గిరి రాజ్‌పుట్ దళానికి చెందిన కెప్టెన్ జాస్రామ్‌కు అశోక చక్రం బహూకరించారు.

రాష్ట్రపతి ఆగమనానికి ముందు రెండు హెలికాప్టర్ విమానాలు కవాతు జరిగే మార్గంమీద క్రిందగా ఎగిరినవి.

రాష్ట్రపతి విచ్చేసిన అయిదు నిమిషాలకు పెరేడ్ ప్రారంభమయింది. పెరేడ్‌ను ఢిల్లీ, రాజస్థాన్ ప్రాంతాల కమాండింగ్ అఫీసరు మేజర్ జనరల్ ఎస్. ఎస్. కొల్రా వందన స్వీకార వేదిక ముందుగా నడిపించారు.

జనరల్ కొల్రా వెనుక అశ్వారూఢులైన అశ్వికదళం, ఆ వెనుక తలపాగాలు ధరించి ఒంటెలమీద కొందరు అనుసరించారు.

వారి వెనుక యాంత్రిక విభాగం కదిలింది. టాంకుల వెనుక దేశంలోని వివిధ ప్రాంతాల బెటాలియన్ల నుంచి వచ్చిన సైనికులు నడిచారు. వారిని నౌకా, వైమానిక దళాలకు చెందిన సభ్యులు, ప్రాంతీయ సైన్యం, సరిహద్దు భద్రతా దళాల సభ్యులు కేంద్ర రిజర్వ్ పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది, ఎంబులెన్సు, ఎన్.సి.సి. క్యాడెట్స్ అనుసరించారు.

దీనికి వెనుక సాంస్కృతిక విభాగం నడిచింది. సంగీత విద్వాంసులు, జానపద అవార్డులను అందుకొన్న కొందరు బాలబాలికలు నాలుగు ఏనుగులపై అధివసించి అనుసరించారు.

ఆయా రాష్ట్రాల గ్రామీణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తున్న 15 ప్రదర్శన శకటాలు ఏనుగులను అనుసరించినవి. పశ్చిమ బెంగాల్, కేరళ, ఒరిస్సా, గుజరాత్ రాష్ట్రాలు ఇట్టిశకటాలను తమిమ వంపలేదు. అయితే ఈ రాష్ట్రాలవారు కొందరు జానపద నృత్య కారులను పంపించారు.

ఈ శకటాల వెనుక వివిధ రక్షణ సంస్థలకు చెందిన 66 మంది కార్మికులు, నాయకుడు శ్రీ జగ్‌నాథ్ సర్కార్‌తో వర్షం అనంతరం ఎస్. ఎస్. పి. నాయకత్వాన మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశాలు పెరిగినవని తెలియజేశారు.

నేటినుంచి ఇండియాలో పర్యటించనున్న బెల్జియం రాజదంపతులు

బీహార్ గవర్నర్‌తో శ్రీ దరోగారాయ్ భేటీ

తనను 186 మంది ఎం.ఎల్.ఎ.లు బలపరుస్తున్నట్టు వివరణ

పాట్నా, జనవరి 27— బీహార్ అసెంబ్లీలోని అధికార కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ దరోగారాయ్ నేడు గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోను కలుసుకొన్నారు.

రాష్ట్ర శాసన సభలోని 318 మంది సభ్యులలో 186 మంది తనను బలపరుస్తున్నట్టు ఆయన గవర్నర్‌కు తెలియచేశారు.

ఆ తర్వాత విడుదలైన రాజభవన్ ప్రకటనలో ఈ నెలాఖరులోపు శ్రీ దరోగారాయ్ తిరిగి గవర్నర్‌ను కలుసుకొనగలరని పేర్కొన్నారు.

తాను ముందుగా హామీనిచ్చినట్టు శ్రీ దరోగారాయ్ తనను బలపరుచే సభ్యుల జాబితాను గవర్నర్‌కు అందచేయలేదు.

తనను బలపరుచే పార్టీలలో కొన్ని ఇంకా లాంఛనంగా నిర్ణయం గైకొనకపోవడం వల్ల శ్రీ రాయ్ సభ్యుల జాబితాను గవర్నర్‌కు సమర్పించలేదని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి ఉపనాయకుడు శ్రీ భాదర్ పాండే చెప్పారు.

ఎస్. ఎస్. పి. మద్దతు లేకుండా కూడా అధికార కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని ఆయన చెప్పారు.

ఇది ఇలా వుండగా ఎస్. ఎస్. పి. ఉపనాయకుడు శ్రీ ఇందిర కుమార్ పత్రికల వారితో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ జగ్‌నాథ్ సర్కార్‌తో వర్షం అనంతరం ఎస్. ఎస్. పి. నాయకత్వాన మంత్రివర్గం ఏర్పాటుకు అవకాశాలు పెరిగినవని తెలియజేశారు.

ఎక్కువ రాలుబడి నిచ్చే వరివంగడాల సాగు

ఏ సమితిలోను మూడువేల ఎకరాల మేరకు తగ్గరాదని చిత్తూరు జిల్లా కలెక్టరు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాళహస్తి, జనవరి 27—.

అధిక రాలుబడినిచ్చే వరి వంగడాలను ప్రతి సమితిలోను కనీసం మూడు వేల ఎకరాలకు తక్కువ కాకుండా వచ్చే సీజనులో పండించేట్టు చూడవలెనని అధికారులకు చిత్తూరుజిల్లా కలెక్టరు విజ్ఞప్తిచేశారు.

తాలూకాలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, కాళహస్తి, తొట్టంచేను సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి, శ్రీ రామకృష్ణారెడ్డి తహశీలుదారు, శాసనసభ్యులు శ్రీ బి.జి. సుబ్బరామిరెడ్డి, చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కృష్ణమూర్తి తదితర అధికార, అనధికారులతో తాలూకా పరిస్థితుల గురించి కలెక్టరు చర్చలు జరిపారు.

రైతులకు వరపతి సౌకర్యం, స్థానిక స్టేట్ బ్యాంకి, చిత్తూరు డిస్ట్రిక్ట్ కోపరేటివ్, సెంట్రల్ బ్యాంకిద్వారా ఇప్పించగలమని ఆయన హామీ ఇచ్చారు.

సుటుంబ నియంత్రణ కార్యక్రమం కట్టుదిట్టంగా నడవడానికి మార్చి అభయసర్వేసం వెయ్యి వేసక్టమీ, ట్యూబెక్టమీ అవరేషన్లు నిర్వహించవలెనని, సమితి ప్రాంతంలో ఆయా కేంద్రాలలో, వేసక్టమీ, ట్యూబ్‌క్టమీ జరిపించవలెనని కలెక్టరు ఆదేశించారు

కలెక్టరు భూమి తగదాలపై వచ్చిన ఫిర్యాదులు తీసుకొని వెంటనే ఆయా స్థలాలను తనిఖీ చేసి విచారించారు.

వ్యాపించింది. కొందరు తమ దుకాణాలను మూసివేశారు. ట్రాఫిక్‌ను తదితర మార్గాలలో తరలించడం కూడా జరిగింది.

పోలీసులు హుటాహుటిగా రావడంతో విద్యార్థుల గుంపు చెల్లాచెదురైంది.

సికింద్రాబాద్‌లో స్కూలు విద్యార్థులచే బస్సులపై రాళ్లు

రిపబ్లిక్ దినోత్సవం నాడు మిరాయిలు అందనందున

హైదరాబాద్, జనవరి 27— రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మిరాయిలు అందని కారణంచేత హైస్కూలు విద్యార్థుల జట్టు ఒకటి నేటి ఉదయం సికిందరాబాద్‌లో రాష్ట్ర రవాణా సంస్థ బస్సులపై రాళ్లు రువ్వడం ద్వారా తన ఆగ్రహాన్ని వ్యక్తంచేసింది.

నిన్నటి రోజున అసహ్యంగా వంచడం వల్ల స్కూలు మేనేజిమెంటు పంపిణీ చేసిన మిరాయిలు ఆ విద్యార్థులకు అందలేదు, ఈ విషయాన్ని విద్యార్థులు నేటి ఉదయం అధికారులకు తెలిపారు. అయితే తమ ఫిర్యాదుపట్ల అధికారులు ఆసక్తి కనపరచనందున నిస్పృహ చెందిన ఆ జట్టు పాఠశాల నుంచి వెలుపలికి వచ్చి రోడ్డుమీదపోయే వాహనాలపై, రవాణా బస్సులపై రాళ్ళు రువ్వారు.

కొంతసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్తత

కేరళ అసెంబ్లీ నుంచి మార్క్సిస్టుల వాకౌట్

పోలీసు కాల్పులపై వాయిదా తీర్మానానికి అనుమతించనందుకు

త్రివేంద్రం, జనవరి 27— కుట్టినాడ్‌వద్ద నిన్న వ్యవసాయ కూలీలపై జరిగిన పోలీసు కాల్పులవల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరపాలన్న తమ కోరికను తిరస్కరించినందుకు కేరళ అసెంబ్లీలోని మార్క్సిస్టు సభ్యులు, ఎస్. ఎస్. పి. కె. టి. పి. సభ్యులు వాకౌట్ చేశారు.

తాము లేరిగి ఈ రోజు సభలో అడుగుపెట్టడోమని శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశాడు, కొద్దిసేపు తరువాత ఎస్. ఎస్. పి. సభ్యుడు లేరిగి సభలోనికి వచ్చారు. కాని కె. టి. పి. సభ్యుడు శ్రీ టి. వెల్లింగ్డన్ మాత్రం తిరిగి రాలేదు.

అంతకుముందు శ్రీ అచ్యుతానందన్ తెచ్చిన సావదాన తీర్మానానికి అనుమతిస్తే విషయం గురించి మాట్లాడుతూ హోంమంత్రి శ్రీ మహమ్మద్‌కోయా కుట్టినాడ్ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపనున్నట్టు చెప్పారు.

నిన్న జరిగిన ఈ కాల్పులలో ఒకరు మరణించగా, మరొకరు తీవ్రగాయాలకు గురి అయ్యారు.

అన్నిరకాల ఆహార పదార్థాలకు ప్రచారం

కొత్తవేత్తలకు కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 27—గోధుమలో తయారయే ఆహార పదార్థాలను మాత్రమే ప్రచారం చేయడం సరికాదని కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ భారతీయ శాస్త్రవేత్తలను విమర్శించారు

"గుజరాత్ ప్రభుత్వంపై ప్రజలను రెచ్చగొట్టడమే ప్రధాని పర్యటన లక్ష్యం"

—శ్రీ మురార్జీదేశాయ్ ఆరోపణ

అహమ్మదాబాద్, జనవరి 27—

ప్రధాన మంత్రి ఇటీవలి గుజరాత్ పర్యటన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టడానికేనని ప్రతిపక్షంకాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీదేశాయ్ వర్ణించారు.

రాష్ట్రంలో అయిదు రోజులపాటు పర్యటించడానికి శ్రీ దేశాయ్ మొన్న రాత్రి ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. ప్రధాని తన పర్యటన సందర్భంలో చేసిన ప్రసంగాలు ప్రజలపై వత్తిడి తీసుకురావడానికి ఉద్దేశించబడినవని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రధాన మంత్రిని అధికారం నుంచి కూలత్రోయడానికి గుజరాత్ నాయకత్వం ప్రయత్నిస్తున్నదని ప్రధాని చేసిన ఆరోపణను శ్రీ దేశాయ్ ఖండించారు. గుజరాత్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి తన డిప్యూటీ మంత్రులలో ఒకరికి శ్రీమతి గాంధి బాధ్యత అప్పగించారని శ్రీ దేశాయ్ ఆరోపించారు.

సోషలిస్టు కార్యక్రమాలను అమలు జరపడంలో కాంగ్రెసులోని వృద్ధ నాయకులు అడ్డుకున్న ఒక్క ఉదాహరణను చెప్పవలసిందని ప్రధానికి శ్రీదేశాయ్ సవాల్ చేశారు.

యు. పి. గవర్నర్‌తో త్రిపాఠి చర్చలు

—రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిపై

లక్నో, జనవరి 27— ఉత్తరప్రదేశ్ అధికార కాంగ్రెసు నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ మొన్న గవర్నర్‌ను కలుసుకొన్నారు. ఆ తరువాత బి. కె. డి. నాయకుడు శ్రీ చరణ్‌సింగ్‌తో చర్చలు జరిపారు.

జనసంఘం నాయకుడు మాజీ ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ రాంప్రకాష్ గుప్తా శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు. శ్రీ చరణ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వగలమని శ్రీ త్రిపాఠి ఏదైనా సూచించినదీ లేనిదీ తెలుసు కొనడానికి ఆయన శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు.

శ్రీ త్రిపాఠిని కలుసుకొన్న తర్వాత శ్రీ చరణ్‌సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ గుప్తా మంత్రివర్గం నుంచి ఉత్తర ప్రదేశ్‌కు విముక్తి ఎలా కలిగించాలన్న విషయాన్ని గురించి తామువర్చించినట్టు తెలియజేశారు.

గుప్తా మంత్రివర్గం పతనమైతే ఎవరు నాయకత్వాన ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న విషయాన్ని గురించి కూడా చర్చించారా అనిప్రశ్నించగా నాయకత్వం సమస్య పెద్దఅడ్డంకికాదని ఆయన సమాధానం చెప్పారు.

"గుప్తా మంత్రివర్గాన్ని పడగొట్టడం సముచితం కాదు"

శ్రీ నిజలింగప్ప ప్రకటన

లక్నో, జనవరి 27— ఉత్తరప్రదేశ్ ఆర్థికపురోభివృద్ధిని సాధిస్తున్న తరుణంలో గుప్తా ప్రభుత్వాన్ని పడగొట్టాలనడం సముచితంకాదని ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

రాష్ట్రంలో తన రెండురోజుల పర్యటనపై అభిప్రాయాలను తెలియచేస్తూ రాష్ట్రంలో తాము వెళ్ళిన ప్రతిచోట తమకు ప్రజలు ఘన స్వాగతం చెప్పారని అన్నారు.

తమ వర్గంవారు ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ఎక్కువ గల్లంతులు జరగలేదని ఆయన అన్నారు.

ప్రధానిని గురించిగాని, కమ్యూనిస్టులను గురించికాని విమర్శించినప్పుడు మాత్రం కొంతమంది యువకులు కొద్దిగా ఆందోళన చేశారని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

శ్రీ సి. బి. గుప్తాకు అస్వస్థత

లక్నో, జనవరి 27— ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాకు అస్వస్థతగా వుండడంవల్ల నిన్న ఉదయం ఇక్కడ బలరామ్‌పూర్ ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ గుప్తా అధిక శ్రమవల్ల, గాస్ట్రిక్ వ్యాధివల్ల బాధపడుతున్నారని, ఆయన పరిస్థితి ఇప్పుడు మామూలుగానే వుందని ఆయనను పరీక్షచేసిన డాక్టర్ ఎస్. బి. లేర్ పత్రికా విలేకరులతో చెప్పారు.

అయినా, ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సలహా యిచ్చారు.

శ్రీ గుప్తా, ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో కలిసి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి మొన్న గోరక్‌పూర్ వెళ్ళారు. కాని, ఆరోగ్యం సరిగా లేనందున నిన్న ఉదయం లక్నో తిరిగి వచ్చారు.

అధికార పక్ష కాంగ్రెసు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ ఆస్పత్రికి వెళ్ళి శ్రీ గుప్తాను పరామర్శించి వచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో రాష్ట్రపతిచే పరమ విశిష్ట సేవా పతకాలను పొందిన తొమ్మిదిమంది సైనికాధికారులు: పై వరుస: జె. ఎస్. అరోరా, అజిత్‌సింగ్, ఎస్. కృష్ణన్, మధ్య వరుస: ఎస్. సి. రాల్లీ, సగత్‌సింగ్, ఆర్. సింగ్, ఎస్. జి. హజారి, ఉమ్రావ్‌సింగ్, అజిత్‌నాథ్

"దేశ పురోగతిని ఎవరూ నిరోధించజాలరు"

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ ఉద్ఘాటన

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో సైనిక విన్యాసాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27—

సౌభాగ్యంవైపు దేశం పురోగమిస్తున్నదని, దాని అభివృద్ధిని ఎవరు అరికట్టలేరని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిన్న సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్సులో విన్యాసాలు జరిపినవారి నుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ఆ విన్యాసాలలో రక్షణ శాఖలోని మూడు విభాగాలు, పోలీసు, ఎన్. సి. సి., హోంగార్డు, అగ్నిమాపక దళంకు చెందిన వారు పాల్గొన్నారు.

అయితే ఇటీవలి కాలంలో తలెత్తిన కుల, మత శత్రువర్గాల ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అటువంటి విచ్ఛిన్న ధోరణులకు లోను కావలదని ఆయన ప్రజలను కోరారు.

దేశంలో వ్యవసాయ ఉత్పత్తి రెట్టింపు అయిందని, పారిశ్రామిక ఉత్పత్తి రెట్టింపుకు పైగా పెరిగిందని ఆయన తెలియజేసి, హరిత విప్లవం ఫలితాలపట్ల ఆయన తన హర్షం వెలిబుచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పతకాలు లభించిన వారికి గవర్నరు ఆ పతకాలను బహూకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ఇతర మంత్రివర్గ సభ్యులు, అధికార పక్ష కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. వి. గురుమూర్తి, పెద్దమంది అధికార, అనధికార ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాపితంగా ఉత్సవాలు జరిగాయి.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తెలంగాణా ప్రజాసమితి ఈ ఉత్సవాలను బహిష్కరించింది.

వరంగల్లులో

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా వరంగల్లు పట్టణంలో పతకాలవిష్కరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

నిన్న ఉదయం మల్టీ పర్పస్ హైస్కూల్ వద్ద జిల్లా కలెక్టర్ శ్రీ పి. కె. దొరైస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తెలంగాణా ప్రజాసమితి అధికార కార్యక్రమాలను బహిష్కరించినప్పటికి, కొన్ని ప్రాంతాలలో తెలంగాణా వాకాలను ఆవిష్కరించారు.

హైదరాబాద్‌లో ప్రజాసమితిచే బహిరంగసభ

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా అధికార కార్యక్రమాలను బహిష్కరించవానికి నిర్ణయించిన తెలంగాణా ప్రజాసమితి నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేసింది.

ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి ఆ సభలో ప్రసంగిస్తూ ఫిబ్రవరి 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తుది పోరాటంలో పాల్గొనడానికి అనుమతి సత్యాగ్రహులను సమీకరిస్తామని తెలియజేశారు.

ప్రతి సత్యాగ్రహిపక్షం నుంచి ఒక రూపాయి వసూలు చేయడం, సత్యాగ్రహులను ప్రజా సమితి కిరాయికి తీసుకొస్తున్నదన్న ప్రచారాన్ని దుష్ప్రచారం చేయడానికే నని ఆయన చెప్పారు.

భువనేశ్వర్‌లో

భువనేశ్వర్, జనవరి 27— రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఒకే చోట రెండు రకాల సభలు ఏర్పాటు చేసినట్టు తెలియవచ్చింది.

ఒక పతకాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్. మిశ్రా ప్రతిపక్షం కాంగ్రెస్ తరపున ఆవిష్కరించగా, అధికారపక్ష కాంగ్రెస్ తరపున శ్రీ బి. పాణిగ్రహి మరి ఒక పతకాన్ని ఆవిష్కరించారు.

తమిళనాడులో

మద్రాసు, జనవరి 27— రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా తమిళనాడు రాష్ట్ర రాజధానిలోను, జిల్లాల ముఖ్య పట్టణాలలోను సైనిక విన్యాసాలు జరిగాయి.

మద్రాసు నగరంలో రాష్ట్ర గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ నిన్న ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సైనికవందనాన్ని స్వీకరించారు.

అస్వస్థులుగా వుండటంవల్ల ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అధికార కార్యక్రమానికి హాజరుకాలేదు.

నిన్న సాయంత్రం గవర్నరు రాజభవన్ వద్ద రాష్ట్ర మంత్రులకు, హైకోర్టు న్యాయమూర్తులకు, అధికారులకు, పురప్రముఖులకు విందు చేశారు.

మైసూరులో

బెంగుళూరు, జనవరి 27— రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిన్న ఉదయం ఇక్కడ జరిగిన సైనిక విన్యాసాల సందర్భంగా ప్రసంగిస్తూ ఉన్నవారికి, లేనివారికి మధ్య అగాధం ఇదివరకటికంటే పెరగకపోయినప్పటికీ, అదేవిధంగా వున్నదని, పని చేయడంకంటే మాటలతో కాలం వెళ్ళబుచ్చడమే ఇందుకు కారణమని ఆయన చెప్పారు.

గవర్నరు సౌర్ పెరేడ్ గ్రౌండ్సువద్దకు వచ్చినపుడు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ఆయనకు స్వాగతం చెప్పి, పుష్పమాలను సమర్పించారు.

రాష్ట్రంలోని జిల్లా ముఖ్యపట్టణాలలోను, విద్యాసంస్థలలోను జండావందన స్థీరాలు, విన్యాసాలు, ఆటల పోటీలు జరిగాయి

"శాంతి, భద్రతలను కాపాడండి"

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 27— దేశ ఆర్థిక పురోభివృద్ధి కొనసాగింపుకు హామీగా శాంతి, భద్రతలను కాపాడవలసిందని రాష్ట్ర గవర్నరు శ్రీ ఖందూభాయ్ దేశాయ్ రాష్ట్ర ప్రజలకు నిన్న విజ్ఞప్తి చేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిన్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారంచేసిన సందేశంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

పూర్తిగా వ్యవసాయక దేశంగా వున్న భారతదేశం అధునాతన పారిశ్రామిక దేశంగా త్వరితగతిని మారుతున్నదని ఆయన చెప్పారు.

బ్యాంకులు, జీవితబీమాసంస్థ జాతీయకరణ, భూ సంస్కరణలు, పారిశ్రామికీకరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగమని, పంచవర్ష సమానంగా పంచే కార్యక్రమంలో భాగమని ఆయన చెప్పారు.

దేశ సమైక్యతను కాపాడడానికి, సమానత్వం, సెక్యులర్ భావాలను అలవర్చుకోవాలని శ్రీ దేశాయ్ ప్రజలను కోరారు.

శ్రీ జ్యోతిబసు లేఖకు ముఖ్యమంత్రి సమాధానం

శుక్రవారం లోపుగా పంపాలని బంగ్లా కాంగ్రెసు తీర్మానం

కలకత్తా, జనవరి 28—యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారిగా ముఖ్యమంత్రి ఆధిక్యతను సవాలుచేస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు 25వ తేదీన ప్రానిన లేఖకు సమాధానం పంపడానికి శ్రీ అజయ్‌ముఖర్జికి బంగ్లా కాంగ్రెసు సెక్రటేరియట్ అధికారమిచ్చింది.

బంగ్లాకాంగ్రెసు సెక్రటేరియట్ మొన్న రాత్రి చేసిన తీర్మానంలో కొంతమంది ఫ్రంట్ సభ్యులు సమాధానం పంపడాన్ని వాయిదావేయవలసిందిగా కోరినప్పటికి, ఈ విషయంలో యునైటెడ్ ఫ్రంట్ ఎట్టి తీర్మానాన్ని ఆమోదించలేదని పేర్కొన్నారు.

ఈ పరిస్థితులలో ఫ్రంట్ తిరిగి సమావేశమయ్యేలోపుగా శ్రీ బసు లేఖకు సమాధానం పంపడానికి శ్రీ ముఖర్జికి బంగ్లా కాంగ్రెసు సెక్రటేరియట్ అధికారమిచ్చింది.

ఫ్రంట్‌లో సమైక్యతా సాధనకు కృషి

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధవాన్ హామీ

కలకత్తా, జనవరి 27— యునైటెడ్ ఫ్రంట్ పార్టీలను సమైక్యపరచడంలో తాను శాయశక్తులా కృషి చేయగలనని పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధవాన్ రాష్ట్ర ప్రజలకు హామీ నిచ్చారు.

యునైటెడ్ ఫ్రంట్ ఇక ముందు కూడా కొనసాగాలనే నా కోరిక" అని ఆయన అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సందేశమిస్తూ ప్రజలందరు నిష్పక్షపాతమైన గవర్నర్‌గా ప్రస్తుత సంక్షోభంలో యునైటెడ్ ఫ్రంట్ పార్టీలను సమైక్యపరచడం తమ విధి అని తనకు సందేశాలు పంపుతున్నారని, ఆ విషయంలో తన శాయశక్తులా కృషి చేయగలనని శ్రీ ధవాన్ చెప్పారు.

త్వరలో హరియానా లెజిస్లేటర్ల సమావేశం

చండీఘర్ సమస్య విషయమై చర్చించడానికి

న్యూఢిల్లీ, జనవరి 27— చండీఘర్ తమకే చెందాలన్న తమ వాదనను గురించి కేంద్రంపై వత్తిడి తెచ్చే నిమిత్తం హరియానా నాయకులు ఒకటి, రెండు రోజులలో రాష్ట్ర లెజిస్లేటర్ల, పార్లమెంటు సభ్యుల సమావేశం జరుపనున్నారు.

హరియానాకు చెందిన ప్రముఖ పార్లమెంటు సభ్యుడు శ్రీ రణధీర్‌సింగ్ నిన్న శ్రీ చవాన్‌ను, శ్రీయుతులు జగజీవన్ రామ్‌ను ఎకృద్దీన్ అలీ అహ్మద్‌లను కలుసుకుని కేంద్రం, అకాలీలతో చర్చలు జరిపే విధానం అవలంబించవలసి కోరారు.

హరియానాకు ఎట్టి అన్యాయం జరిగినప్పటికి తీవ్రపరిణామాలు సమకూరగల పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

డి. ఎం. కె. కమ్యూనిస్టు పార్టీలవంటి ప్రతిపక్షాల అభిప్రాయాలు కూడా ఎంతైనా సంతృప్తికరమవడానికి యత్నించవలసిందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వచ్చే నెలలో గఫార్ ఖాన్ తిరిగి పాకిస్తాన్ రాక

రాజకీయాలలో పాల్గొనగలరట

కరాచీ, జనవరి 27— ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ వచ్చే నెలలో పాకిస్తాన్ తిరిగి రావచ్చునని అనుకుంటున్నారు.

దాదాపు ఆరేళ్ళపాటు ప్రవాసంలోవున్న దాదాఖాన్ పాకిస్తాన్ తిరిగి వచ్చినతర్వాత రాజకీయాలలో పాల్గొనగలరని నేషనల్ అవామీ పార్టీ సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు.

వాయవ్య సరిహద్దులోని పేషావర్‌లో పుంచి పలుసార్లు గఫార్‌ఖాన్ ప్రస్తుత రాజకీయాలలో కీలకపాత్ర నిర్వహించవలసిరని పరిశీలకులు భావిస్తున్నారు.

"సోషలిస్టుచర్యలద్వారానే పేదరికం తొలగింపు"

బొంబాయి కార్మిక సభలో కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ వివరణ

బొంబాయి, జనవరి 27—

సోషలిస్టు చర్యలు తీసుకోవడంద్వారానే దేశంలో పేదరికాన్ని తొలగించగలమని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడ కార్మికుల సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. సోషలిజం భావాలు తగిన విధంగా మార్చుకోవాలని, అందువల్ల, ఫ్యాక్టరీలలోను, వ్యవసాయ క్షేత్రాలలోను పని చేసే వారికి సమాజంలో తగిన గౌరవప్రదమైన స్థానం లభిస్తుందని ఆయన చెప్పారు.

విలాస జీవితం గడుపుతున్నవారిని సమాజంలో గౌరవిస్తున్నారని, దేశ సంపద పెంపుదలకు దేయింబవళ్ళు ఫ్యాక్టరీలలోను, వ్యవసాయ క్షేత్రాలలోను పనిజేసేవారిని అలక్ష్యంచేస్తున్నారని, ఈ ధోరణి త్వరలో మారాలని శ్రీ చవాన్ చెప్పారు.

మహారాష్ట్రను శరణంగా శ్రీ చవాన్‌కు ఇవ్వలేదని శ్రీ ఎస్. కె. పాటిల్ ఇటీవల అన్నమాటలను ప్రస్తావించి, మహారాష్ట్ర ప్రజల శరణమని శ్రీ చవాన్ చెప్పారు. అయిదువందల సంవత్సరాల తరువాతకూడా బొంబాయి మహారాష్ట్రకు చెందదని కొన్ని సంవత్సరాలక్రితం శ్రీ పాటిల్ చెప్పిన విషయాన్ని ఆయనకు గుర్తుచేయదలచుకున్నానని శ్రీ చవాన్ చెప్పారు.

5 వేల రూపాయల కరెన్సీ దండల బహూకరణ

శ్రీ చవాన్ నిన్న ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగించడానికి వచ్చినప్పుడు ఒక రూపాయి నుంచి పదిరూపాయల వరకుగల కరెన్సీనోట్ల దండలను కార్మికులు ఆయనకు బహూకరించారు.

ఆ ధనాన్ని పిల్లల సంక్షేమానికి ఉపయోగించవలసిందని శ్రీ చవాన్ ఆ వేల రూపాయలను రాష్ట్రమంత్రి శ్రీ టి. ఎం. టిడ్డేకు అందజేశారు.

ప్రెసిడెంట్ టిటో దార్‌ఎస్‌సలాం రాక

ఆఫ్రికన్ దేశాల పర్యటనకు

దార్‌ఎస్ సలాం, జనవరి 27— ఏడు ఆఫ్రికన్‌దేశాలలో నెలరోజులపాటు పర్యటించే నిమిత్తం యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో ఖార్టూమ్ మీదుగా నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో ప్రెసిడెంట్ నైరేరే హార్దికంగా స్వాగతం చెప్పారు.

ప్రెసిడెంట్ టిటో ఫిబ్రవరి రెండవ తేదీ వరకు ఇక్కడపుంటారు. ఆయన ప్రెసిడెంట్ నైరేరేతో సంగళవారం ఉదయం చర్చలు జరుపుతారు.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

దిగువ తెలియపర్చబడిన తాలూకాల యొక్క L. T. కనెక్షన్లు యొక్క ప్రయోజనార్థం చిత్తూరు జిల్లా, కాళహస్తిలో ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు ఒకదానిని తెరచుటకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుచే నిర్ణయించబడినది.

(1) పుత్తూరు (2) సత్యవేడు (3) కాళహస్తి

ఆ విధముగా కాళహస్తిలో కొత్త ఆఫీసు 1-2-1970 నుండి పని ప్రారంభించును.

పైన తెలియపర్చిన తాలూకాలలోని L. T. కనెక్షన్లు డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్, ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు, కాళహస్తివారిలో ఉత్తరప్రత్యుత్తరములు జరుపవలసిందిగాను, మరియు 1-2-1970 తేదీనుండి చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, మరియు మనీఆర్డర్లు డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్, ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసు, కాళహస్తి వారి పేర పంపవలసిందిగా కోరడమైనది.

(సం) వై. యన్. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, పటేభాన్ పేట, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన అయిటములు సరఫరా చేయబడుటకు సీలుచేసిన టెండర్లు అయిటములు 1 నుంచి 9 వరకు అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (జనరల్) మరియు అయిటములు 10 నుంచి 12 వరకు అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (స్టోర్సు) వారి నుండి పూర్తి వివరములుగల ఖాళీ టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దాఖలు రు 1000 ఎర్నెస్టు మనీగా వగుడుగాని లేదా దీనికుండు డ్రాఫ్టుగాని చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, మిషీరాబాద్, హైదరాబాద్ వారికి చెల్లించాలి. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడును. ఈ సొమ్ము టెండరుతోపాటు జతపరచాలి. అట్లు కానిచో టెండరు ఎడిలించబడును.

చివరి కాలమునకు ప్రతి అయిటమునకు తెలియపర్చబడిన తేదీలో టెండరు క్లోజింగ్ కాలము గం. 14.30లు. టెండరు తెరచుటకు గం. 15.00లు అయి వున్నది.

జనరల్ మేనేజరు

మహబూబ్‌నగర్
హైదరాబాద్-20

క్ర. నెం.	వివరము	యూనిట్	మొత్తము	క్లోజింగ్ తేదీ
1.	1/4" తక్కువ గాసునకు బిగించుటకు క్లేయర్ రైట్ రబ్బరు	మీటరు	15,500	
2.	వివిధ సైజులలో కార్క్ షీటులు	సంఖ్య	8,700	
3.	లార్డరీ మరియు సాకేజ్ మూవ్‌మెంటులో ప్రాక్టికల్ కెరాంస్కులు డైవుతో పార్టి మిర్రర్ రెట్రోవిస్ కాన్వెక్సు సైజు.			18-2-1970
4.	కండక్టర్లకు లెదర్ బాగ్స్	సంఖ్య	1,700	
5.	టార్పాలిన్స్—సైజులు 5 మీటరు×3 మీటర్లు	సంఖ్య	2,400	
6.	వివిధ సైజులలో చెమ్ క్లోత్ చెప్పులు	జతలు	1 500	19-2-1970
7.	వివిధ సైజులలో అల్యూమినియం బిడింగ్స్	మీటరు	20 000	
8.	వివిధ గ్రామెజీలలో పెంపు ఉపరేయబడిన క్రిమ్‌బాల్స్.	500 మీ.	22 400	
9.	800×20 మరియు 825×20 టైర్ రిట్రెడింగ్/రికాసింగ్	టన్ను	4 000	25-2-1970
10.	రోటరీ టెమ్. పార్ట్ నెం. RE 508/4	—	—	
11.	మెటల్ ఆర్క్ మరియు రబ్బరు బేలు ఫ్లాట్ 4 V మరియు 12 V బిల్ స్ప్రింగ్ సైజర్	సంఖ్య	6,000	
12.	కెటిల్ స్టార్టరు (81/044').	మీటర్లు	1,340	18-2-1970
			4 800	

ప్రతి అయిటమునకు రు 5/- (అయిదు రూపాయలు) నగదుగాగాని లేదా పై అర్డరు ద్వారాగాని చెల్లించి అయిటములు నెం. 1 నుంచి 9 వరకు అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (జనరల్) మరియు అయిటములు నెం. 10 నుంచి 12 వరకు అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు (స్టోర్సు) వారి నుండి పూర్తి వివరములుగల ఖాళీ టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దాఖలు రు 1000 ఎర్నెస్టు మనీగా వగుడుగాని లేదా దీనికుండు డ్రాఫ్టుగాని చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, మిషీరాబాద్, హైదరాబాద్ వారికి చెల్లించాలి. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడును. ఈ సొమ్ము టెండరుతోపాటు జతపరచాలి. అట్లు కానిచో టెండరు ఎడిలించబడును.

చివరి కాలమునకు ప్రతి అయిటమునకు తెలియపర్చబడిన తేదీలో టెండరు క్లోజింగ్ కాలము గం. 14.30లు. టెండరు తెరచుటకు గం. 15.00లు అయి వున్నది.

జనరల్ మేనేజరు

ఆహ్వానము

26-1-70 తేదీ పత్రికలో 9 వ పేజీలో SNZP హైస్కూలు, చేర్లోలు హెడ్మాస్టరు గారికి ఆహ్వానం ప్రకటనలో హెడ్మాస్టరు శ్రీ మల్లంపాటి మధుసూదనరావుగారు అని చదువుకోప్రార్థన

ఆహ్వాన సంఘం

నెలకు రు. 10 ల వాయిదాపై

ఆల్ వరల్డ్ స్టాండర్డ్ ట్రాన్సిస్టర్ (జపాన్ మోడల్) డబుల్‌స్పీకర్ 8 బాండ్స్, 8 ట్రాన్సిస్టర్ నైట్ లాంప్‌తో ఫిట్ చేయబడిన ట్రాన్సిస్టరు ప్రతి పట్టణమునకు, నగరమునకు పంపబడును. ఇండియాదర రు.300/-. ఆర్డరు ఇంగ్లీషులో పంపండి.

Allied Trading Agencies, (AJ) P. B. No. 2123, Delhi-7.

1970 లో మీ అదృష్టం

ఏదైన ఒక పుష్పం పేరున్ను, మీ చిరునామాయున్ను—ప్రానిన ఒక పోస్టు కార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీ, సంతానం, వివాహం, సౌఖ్యం, మొదలైన వివరములు, దుష్టగ్రహ పీడకణలకు శాంతి విధానములతో పాటు రు. 1-25 పైసలకు పంపగలము. డిస్టేటు అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTISHI (JJ)
P B. 56 JULLUNDUR CITY

తంతి—తపాల శాఖ

హుమ్మాయిదాద్ వద్ద 'స్టాఫ్ క్వార్టర్లు (టైపు I-4, టైపు II-4) నిర్మించే పనికి (ఎస్టిమేటు విలువ రు. 67,867) టెండర్లు తీసుకొనుటకు, తెరచుటకు 9-2-1970 తేదీ వదనగా గం. 3-00 మరియు గం. 3-30 లకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్, (పి అండ్ టి) హైదరాబాద్-27 వారిచే పాడిగింపబడినది. టెండరు డాక్యుమెంట్లను, ఎరిజనల్ ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్, ఎన్‌లిస్టుమెంటు ప్రూఫ్ దాఖలు చేసి 7-2-1970 వరకు కొనవచ్చును. ఇతర వివరములలో మార్పులేదు.

davp 710 680 /69

కొత్త ఏజంట్లు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, "ఆంధ్రజ్యోతి" ఆంధ్ర వార ఎడిషన్ లపై సొంత బాధ్యతపై విక్రయించుటకు ఈ క్రింది వారిని ఏజంట్లుగా నియమించబడినారు.

బి. శ్రీనివాసోపాల్ 25-1-70 నుండి
పెంకటగిరి టౌను, నెల్లూరు జిల్లా

1—1—70 నుండి
సి. హెచ్. సత్యారెడ్డి, విప్రదోలు
గొల్లలమామిడాడ, తూర్పుగోదావరిజిల్లా

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", విజయవాడ-2.

వర్గీకృత ప్రకటన

అమ్మకం

హార్స్ పవర్ 14 = 12 B. H P నాట్ల్ పైపు రివల్యూషను 700 గల ఇంజిను అమ్మకమునకు సిద్ధముగా వున్నది.

శ్రీ విజయలక్ష్మి కైరమ్ మిల్, మేనేజరు: గోగినేని అప్పయ్య, అవనిగడ్డ, దివి తాలూకా, కృష్ణాజిల్లా.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఆందోళన

దౌర్జన్య రహితంగా ఉంటుందని చెప్పలేమని విద్యార్థి నాయకుడు శ్రీ మల్లికార్జున్ వివరణ

హైదరాబాద్, జనవరి 27—

ప్రత్యేక రాష్ట్ర సాధనకు వచ్చే ఫిబ్రవరి 20 వ తేదీ నుంచి ఉధృతంగా ప్రారంభించతలపెట్టిన పుద్యమం దౌర్జన్య రహితంగా ఉంటుందని చెప్పజాలమని తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ కమిటీ అధ

విశ్వనాథ, జాషువాలకు "పద్మభూషణ్" బిరుదులు

ఘంటసాల, రేలంగి, వేదాంతం సత్యనారాయణ గార్లకు "పద్మశ్రీ"

న్యూఢిల్లీ, జనవరి 27—

తెలుగులో ప్రసిద్ధకవి పండితులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, జాషువాలకు, ముయిరుల్ల రామబ్రహ్మంకు పద్మభూషణ్ లభించింది.

తెలుగు సినీమా గాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, నటుడు శ్రీ రేలంగి వెంకటరామయ్య, కూచిపూడి నాట్యశాస్త్ర ప్రవీణుడు శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ గార్లకు పద్మశ్రీ లభించింది.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో వరిపాలనాదక్షులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు, సాంఘిక కార్యకర్తలు, క్రీడాకారులు మొత్తం 114 మందికి రాష్ట్రపతి పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ బిరుదులు ప్రదానం చేశారు.

అసామాన్య సేవచేసిన వారికి లభించే పద్మ విభూషణ్ ఏడుగురికి లభించింది. వీరిలో సైనిక సిబ్బంది మాజీ ప్రధానాధికారి జనరల్ ఏ. సి. కుమారమంగళం, శ్రీ జి. ఎ. నరసింహారావుకు (కేంద్ర జలవిద్యుత్ సంఘం చైర్మన్)వ్యవసాయ శాస్త్రంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ కె. రామయ్య, ప్రముఖ భూగర్భ శాస్త్రపరిశోధకుడు శ్రీ ఆర్. ఎమ్. ఎస్. కృష్ణన్ (భారతీయ వైద్య పరిశోధన మండలి డైరెక్టర్) "పద్మభూషణ్" బిరుదు ఇచ్చారు.

ప్రఖ్యాత భరత నాట్యవిదుషీమణి కమలా లక్ష్మణ్‌కు కూడా పద్మభూషణ్ లభించింది.

భారతీయ శిశు సంక్షేమ మండలి తరఫున ఏడుగురు బాలబాలికలకు జాతీయ బహుమతుల ప్రదానం చేసిన ప్రధాని ఇందిరా గాంధి

ఇజ్రాయెల్‌కు అమెరికా ఆయుధ సరఫరా

ప్రెసిడెంట్ నిక్సన్ వివరణ

వాషింగ్టన్, జనవరి 27—పశ్చిమ ఆసియాలోని అరబ్ రాజ్యాలు శక్తివంతమైతే, వాటివల్ల ఇజ్రాయెల్‌కు ముప్పు వాటిల్లగలదని భావించిన పక్షంలో ఇజ్రాయెల్‌కుఆయుధాలు సరఫరా చేయడానికి అమెరికా వెనుదీయబోదని ప్రెసిడెంట్ నిక్సన్ నిన్నరాత్రి ప్రకటించారు.

అమెరికన్ యాదులకు ఒక సందేశమిస్తూ తమ ప్రజల భద్రతకు ముప్పువాటిల్లగలదని భావించినప్పుడు ఇజ్రాయెల్‌వంటి మిత్రదేశానికు అమెరికా ఆయుధ సహాయం చేయగలదని ఆయన పేర్కొన్నారు.

లిబియాకు సూపర్ విమానాలను విక్రయింపనున్నట్టు ఫ్రాన్సు ఇటీవల చేసిన ప్రకటనవల్ల పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత ఏర్పడింది.

ఇజ్రాయెల్ ప్రధాని హర్షం

జెరూసలెం, జనవరి 27—అవసరమైతే ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయగలమని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రకటనపట్ల ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ హర్షం వెలిబుచ్చారు.

అరబ్ దేశాలు పెద్ద ఎత్తున ఆయుధాలు సమకూర్చుకొంటున్న దృష్ట్యా ఇజ్రాయెల్‌కు అమెరికా సహాయం అవసరమైనదని ఆమె అన్నారు.

రాష్ట్రీయ సాధనలో కార్మికుల పాత్ర

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27— సర్వులకు సమభావకాలు, న్యాయం సాధించడానికి గాను సామాజిక-న్యాయం కొరకు విస్తృత రంగంలో జరిగే పోరాటంలో క్రమశిక్షణాబద్ధమైన దళంలా పాల్గొనడానికి కార్మికులు సిద్ధం కావాలని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేడు కార్మికులను కోరాడు.

శ్రీ గుండా నేడు రిపబ్లిక్ దినోత్సవ సందేశమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు లేని కార్మికులుగా జీవితాలను గడుపుతున్న లక్షలాది కార్మికుల పట్ల శ్రద్ధ చూపాలని అన్నాడు.

కడచిన సంవత్సరం ద్వితీయార్థంలో దేశంలో జరిగిన పరిణామాలు పూర్తి మార్పు తెచ్చిపెట్టగలవని, అవి ఎలా పరిణమిస్తాయో ఇంకా నిర్ణయం కావలసి వుందని ఆయన అన్నారు.

భారత విమానయాన సంస్థ అధికార బృందం వాషింగ్టన్ పయనం

విమానాల కొనుగోలువిషయమై చర్చలకు

న్యూఢిల్లీ, జనవరి 25— బోయింగ్—737 విమానాలను కొనుగోలుచేసే నిమిత్తం ఋణ సహాయం కోసం సంప్రతింపులు జరపడానికి భారత విమానయాన సంస్థ ప్రతినిధుల బృందం నిన్న వాషింగ్టన్ బయలు దేరి వెళ్ళింది.

జనరల్ మేనేజర్ (ప్రణాళిక) కె. టి. సలార్ పని, లెక్కల కంట్రోలర్ (ప్రణాళిక) వి. సత్యమూర్తి ఈ బృందంలో సభ్యులు.

ఏడు విమానాల ఖరీదు 33.35 కోట్ల రూపాయలు వుంటుంది. ఒక్కొక్క 30-32 కోట్ల విదేశీ ద్రవ్యం రూపంలో చెల్లించవలసివుంటుంది.

రాష్ట్రంలో బాలసుధలకు అధికారులకు పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 27— రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో రాష్ట్రానికి చెందిన ఈ క్రింద పేర్కొన్న అధికారులకు లభించిన మూడు పతకాలను ఇవ్వడం జరిగింది.

(1) పండి నిత్యానందం (హైదరాబాద్ పోలీసు కమిషనర్), (2) ఎబ్బటి వెంకటేశ్వర్ (డి.ఎస్.పి. వాల్తేరు), (3) పల్లా వెంకట అప్పారావు (కేంద్ర సంపత్తి విభాగం).

"అహింసామూర్తుల అమర గాథలు"

విజయవాడ సభలో ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 27— శ్రీమతి హేమలతా లవణం రచించిన "అహింసామూర్తుల అమర గాథలు" గాంధి మహాత్ముని అహింసా సిద్ధాంతాలను ప్రచారంలోకి తేగలవని "ఆంధ్రజ్యోతి"సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గ్రంథావిష్కరణ చేస్తూ అన్నారు.

శ్రీమతి హేమలత ఎంతో శ్రమపడి విషయాలను సేకరించారని, పెద్దమందికి తెలియని విషయాలను గ్రంథంలో పొందుపరచడం జరిగిందని ఆమె రచించిన తొలి గ్రంథమిదేనని అన్నారు.

"ఆంధ్రజ్యోతి వారపత్రిక ఈ గాథను సీరియల్‌గా ప్రచురించినదని అన్నారు. ప్రచురించిన వ్యాసంకాని, గ్రంథంకాని పుస్తకరూపంలో ప్రచురితమయితే సంపాదకునికి సంతోషంగా వుంటుందని శ్రీ నార్ల అన్నారు.

గ్రంథావిష్కరణ నటుడు నాస్తిక కేంద్రంలో మొన్న సాయంకాలం జరిగింది.

శ్రీమతి అద్దేపల్లి వివేకానందాదేవి సభకు అధ్యక్షత వహిస్తూ, దేశం దౌర్జన్య వద్దతులను అనుసరిస్తున్న ఈరోజులలో అహింసామార్గాన్ని ప్రబోధించే ఇటువంటి పుస్తకాలు అవసరమని అన్నారు.

కడుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి కూడా ప్రసంగించారు.

తొలుత శ్రీలవణం స్వాగతం పలికారు.

బెంగాల్‌లో నాన్ మార్క్సిస్టు ప్రభుత్వం

అధికార కాంగ్రెసు సమర్థించే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 25— పశ్చిమ బెంగాల్‌లో నాన్-మార్క్సిస్టుపార్టీ ఐక్య సంఘటన ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడితే అప్పుడు అందులో పాల్గొనకుండా దానిని అధికార కాంగ్రెసు సమర్థించవచ్చునని తెలుస్తున్నది

బీహార్‌లో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు వున్నాయని, ఉత్తరప్రదేశ్‌లో గుప్తా మంత్రివర్గం పడిపోగలదని నేడిక్కడి సమావేశమైన అధికార కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ అభిప్రాయపడింది.

"చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనం చేయాలి"

ప్రధాని ఏర్పాటుచేసిన ప్రతిపక్ష సమావేశంలో మెజారిటీ సభ్యుల అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 26—

చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చించి, ఈ విషయమై ప్రభుత్వం ఒకటవ తేదీ లోపుగా నిర్ణయం గైకొనాలని నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ప్రతిపక్ష నాయకులలో ఎక్కువమంది అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

అయితే భారతీయ క్రాంతిదళ్ ప్రతినిధి శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి మాత్రం ఇందుకు భిన్నాభిప్రాయం వ్యక్తంచేశారు.

105 నిమిషాలపాటు జరిగిన సమావేశానికి ఉభయ కమ్యూనిస్టుల ప్రతినిధులు, పి. ఎస్. పి, డి. ఎం. కె, అకాలీదళ్, ముస్లింలీగ్ ప్రతినిధులు హాజరైనారు.

డి ఎం. కె. తప్ప మిగిలిన పార్టీలన్నీ చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనంచేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఫిబ్రవరి 1 వ తేదీ లోపుగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించాలని ఈ విషయంలో ప్రభుత్వం ప్రతిష్టకోసం ప్రాకులాడరాదన్న అభిప్రాయాన్ని కూడా వారు వ్యక్తం చేశారు.

ఈ సమావేశాన్ని ప్రతిపక్ష కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘ్, ఎస్. ఎస్. పి. లు బహిష్కరించాయి.

ఈ సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో పాటు హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య హాజరైనారు.

ప్రజాభిప్రాయ సేకరణ

చండీఘర్ సమస్యపై చండీఘర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాత ఈ నిర్ణయం గైకొనాలని ఇద్దరు ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ ఎన్. సి. ఛటర్జి, శ్రీ టి. విశ్వనాథంగార్లు సూచించారు.

చండీఘర్‌ను పంజాబ్‌లో చేర్చాలని కోరినవారు, హరియానాకు అందుకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని కూడా సూచించారు.

మంత్రివర్గం ఉపసంఘ సమావేశం

ఈ సమావేశం ముగిసిన వెంటనే శ్రీమతి ఇందిరా గాంధి తలపని తలంపుగా మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

చండీఘర్ విషయంలో ఏ నిర్ణయమైన పెడరింపులవల్ల జరిగిన పక్షంలో దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుందని ప్రధాని చెప్పారు.

ఈ క్రింది ప్రత్యామ్నాయ మార్గాలలో ఏదైనా సూచించవలసిందిగా ప్రతిపక్షనాయకులను ప్రధాని కోరారు. "చండీఘర్ ప్రస్తుత హోదా కొనసాగింపు, దాన్ని పంజాబ్‌లోగాని, హరియానాలోగాని చేర్చడం లేదా రెండు రాష్ట్రాలకు కొత్త రాజధానుల నిర్మాణానికి తొడ్పడం.

జనీవానగరం హోదా దానికి వుండాలని శ్రీ పి. వి. శాస్త్రి సూచింపగా, అది కూడా ఈ ప్రతిపాదనలలో చర్చకు రావచ్చునని ప్రధాని అన్నారు.

ఈ సమస్యపై ప్రభుత్వ నిర్ణయం గైకొనడానికి ముందు ప్రతిపక్షం అభిప్రాయాలను తెలుసుకొనడానికే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు శ్రీ చవాన్ చెప్పాడు

ఈ సమావేశంలో ఈ కింది ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు.

శ్రీయుతులు దిలాష్‌విల్లాలన్ (డి.ఎం.కె) హిరేన్ ముఖర్జి, భూపేష్ గుప్తా (కమ్యూనిస్టు), సి. రామమూర్తి, సుబ్రహ్మణ్య మీనన్ (మార్క్సిస్టు), ముల్కా గోవిందరెడ్డి, నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.),ప్రకాశ్‌వీర్ శాస్త్రి, కుంభరామ్ ఆర్య (బి. కె. డి.), వరంపుసింగ్(అకాలీదళ్), అబ్దుల్ కోయా (ముస్లింలీగ్), ఫ్రాంక్ అంథోని, టి. విశ్వనాథం, ఎస్ సి. ఛటర్జి (ఇండిపెండెంట్లు).

శ్రీ గుర్నామ్‌సింగ్ సంతృప్తి

చండీఘర్ సమస్యపై మెజారిటీ ప్రతిపక్షాలు వ్యక్తంచేసిన అభిప్రాయాలు పట్ల పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు.

జంబనగరాలలో వైభవోపేతంగా రిపబ్లిక్ ఉత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27— జంటనగరాలలో ప్రజలు సమధికోత్సాహంతో రిపబ్లిక్ దినోత్సవాలు జరుపుకొన్నారు. ప్రధాన కేంద్రాలలో జాతీయ పతాకావిష్కరణలు జరిగాయి.

ప్రభుత్వ కార్యాలయాలలోను, విద్యాసంస్థలలోను తమ ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.

ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ భవనం వద్ద వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ జెండా ప్రతిష్ఠాపన చేశారు.

జాతీయ పతాకం ఆవిష్కరణ తరువాత విద్యాసంస్థలలో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

సాంస్కృతిక, సాహిత్యం, అటల పోటీలు జరిగాయి.

రాజభవనంలో గవర్నర్ విందుతో ఉత్సవం వేడుకలు ముగిసినాయి. ఈ విందుకు ముఖ్యమంత్రి, కాబినెట్ మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, లెజిస్లేటర్లు ఉన్నత అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.

సూర్యాస్తమయం తరువాత చార్మినార్ తదితర ప్రధాన భవనాలకు దీపాలంకరణం చేశారు.

సంక్షేమ సంఘం విజయనగర్ కాలనీవద్ద వేడుకలు జరిగాయి. మునిసిపల్ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు, మంత్రి శ్రీ భగవంతరావులు హాజరైనారు.

అటల పోటీలలో గెల్చిన బాల బాలికలకు మంత్రి శ్రీ చెంచు రామానాయుడు బహుమతి ప్రదానం కావించారు.

కలకత్తా, జనవరి 27—ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి ఎనిమిదవ తరగతి వరకు ఉచిత విద్యా బోధనా సౌకర్యాలు కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి అయిదు కోట్లు కేంద్ర సబ్సిడీ మంజూరు చేయాలని పశ్చిమ బెంగాల్ విద్యామంత్రి శ్రీ సత్యప్రియరాయ్ ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం దానికి అంగీకరించిన పక్షంలో రాష్ట్రప్రభుత్వం మరి నాలుగుకోట్లు కేటాయించగలదని ఆయన ఒక లేఖలో ప్రధానికి వివరించారు.

పదాని ఇంటిముందు శ్రీతుపాన్ నిరశనదీక్ష

చండీఘర్‌ను హరియానాలో కలపాలని కోరుతూ

న్యూఢిల్లీ, జనవరి 26— చండీఘర్‌ను హరియానాలో కలపాలని కోరుతూ హరియానా రాష్ట్ర పార్శ్వద్వార్ లభ్యజీవుడు శ్రీ కె. కె తుపాన్ నిన్న మధ్యాహ్నం ఇక్కడ ప్రధాని నివాస భవనం ఎదుట ఆరు రోజులపాటు నిరాహార దీక్షను ప్రారంభించారు.

నిరాహారదీక్ష తరువాత ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆత్మాహుతి చేసుకుంటానని కూడా అంతకుముందు శ్రీ తుపాన్ ప్రకటించారు. చండీఘర్‌ను పంజాబ్‌లో కలపాలని కోరుతూ ఛతేసింగ్ ఆత్మాహుతి చేసుకొనడానికి ఎనిమిదిరోజుల ముందుగా ఆత్మాహుతి చేసుకుంటానని శ్రీ తుపాన్ ప్రకటించారు.

శ్రీ తుపాన్‌తోపాటు మరికొందరు కూడా నిరశన దీక్ష ప్రారంభించారు. శ్రీ తుపాన్‌తో పాటు తాము కూడా ఆత్మాహుతి చేసుకుంటానని నిరశనదీక్ష ప్రారంభించిన శ్రీ రామచంద్ర యాదవ్ కూడా ప్రకటించారు.

"నవభారత నిర్మాణ కృషికి తోడ్పడండి"

ఎన్. సి. సి. క్యాడెట్లకు ఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 27—

నవభారత నిర్మాణానికి ఎన్.సి.సి.కి చెందిన బాల బాలికలు తమ సేవలను ఉపయోగించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కోరారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే నిమిత్తం దేశం నలుమూలల నుంచి వచ్చిన క్యాడెట్లు ప్రస్తుతం ఇక్కడే వున్నారు. వారినుద్దేశించి ప్రసంగిస్తూ వారు పొందే శిక్షణ విద్య, మంచి పౌరులుగా రూపొందడానికి, విద్య, ఎన్. సి. సి. శిక్షణ పొందే అవకాశాలు లేని వారికి సహాయం చేయడానికి తోడ్పడగలదని ప్రధాని అన్నారు.

క్యాడెట్లు సైన్యంలో చేరినా, సివిల్ సర్వీసులో చేరినా వారు పొందిన శిక్షణకు మాత్రం గొప్ప విలువ కలదని ఆమె అన్నారు.

ఢిల్లీ కంటోన్మెంట్‌లోని గారిసన్ పెరేడ్ గ్రౌండ్స్‌లో క్యాడెట్లు సమావేశమయ్యారు.

ఈ ర్యాలీకి సర్వసైన్యాధిపతి జనరల్ మానెక్‌షా కూడా హాజరైనారు.

దేశానికి పెక్కు సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించడంలో యువకులు ధైర్యాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించగలరన్న ఆశాభావాన్నిఆమె వ్యక్తంచేశారు.

ఎన్. సి. సి. సీనియర్ క్యాడెట్లు చేసిన వ్యాయామం, గైడర్ల విన్యాసాలు మున్నగు వాటిని శ్రీమతి గాంధి తిలకించారు.

సమూనా యుద్ధరంగాన్ని ప్రధాని తిలకించారు. ఈ "యుద్ధరంగం"లో సాయుధ వాహనాలు, ఆరు అంగుళాల మోర్టారులు ఉపయోగించబడినాయి.

పోటీలలో గెలుపొందిన వివిధ రాష్ట్రాలకు చెందిన యూనిట్లకు శ్రీమతి ఇందిర బహుమతి ప్రదానం గావించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఏడాదికి 7 లక్షల విదేశమారకద్రవ్యం

చందన వృక్షాలనుంచి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27— ఆంధ్రప్రదేశ్‌కు ఏటా ఏడు లక్షల విదేశ మారక ద్రవ్యాన్ని మంచిగంధం సంపాదించి పెడుతుంది.

ఎప్పుడూ పచ్చగా కన్పిస్తూ నిరాడంబరంగా వుండే చందన వృక్షాలు రాష్ట్రంలో ముఖ్యంగా చిత్తూరు, మెదక్ జిల్లాలలో విస్తారంగా వుంటాయి. దీని నుంచి అత్యంత పరిమళభరితమైన పదార్థాలను తీస్తారు

ఈ చెక్కనుంచి సుమారుమైన విగ్రహాలు బొమ్మలను రూపొందిస్తారు.

మహనీయులు, భాగ్యవంతుల అంత్యక్రియలకు దీనిని ఉపయోగిస్తారు,

ఆంధ్రప్రదేశ్‌లో కడచిన సంవత్సరం 70 టన్నుల చెక్క ఉత్పత్తి అయింది. టన్నుకు 10 నుంచి 11 వేల రూపాయలు లభిస్తుంది.

చండీఘర్ సమస్య

అఖిలపక్ష కార్యాచరణ సంఘం సమావేశం

అమృతసర్, జనవరి 27— సంత్ ఫతేసింగ్ నిరాహార దీక్షవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించడానికి. చండీఘర్ సమస్యపై కేంద్రం సత్వరమే నిర్ణయం గైకొనాలని కోరడానికి అఖిలపక్ష కార్యాచరణ సంఘం రేపు సమావేశమౌతున్నది.

ఈ సమావేశం జరగాలని విజ్ఞప్తి చేసిన బారిలో జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలదేవ్ ప్రకాశ్, అకాలీదళ్, నియంతసింగ్, చవాన్ సింగ్, పి. ఎస్. పి. అధ్యక్షుడు హరభజన్ సింగ్ వున్నారు.

సంత్ ఆత్మాహుతి చేసుకొన్న సందర్భంలో అనుసరించవలసిన కార్యక్రమాన్ని కూడా కార్యావరణ సంఘం రూపొందించగలదని ఆ ముగ్గురు నాయకులు పేర్కొన్నారు.

అకారణియంతగా పదవీవిద్యార్థులను స్విక రించిన శ్రీ చవాన్, సింగ్ నేడు సీనియర్ నాయకులతో చర్చలు జరిపారు.

జనవరి 31 వ తేదీవరకు శాంతియుతంగా ఆందోళన జరపవలసిందిగా ఆ శాఖలకు ఆదేశాలు జారీచేసినట్టు ఆయన తెలియచేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 29 న సాధారణ సమ్మె

జనవరి 21 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరపవలసిందిగా ముగ్గురు నాయకులు నేడు విజ్ఞప్తిచేశారు.

ఆ రోజున ఊరేగింపులు, సభలు జరపాలని కూడా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆహారధాన్యాలపై కంట్రోల్స్‌ను ఎత్తివేయడంవల్ల ధరలు ప్రజలకు అందుగాదేని తమిళనాడు లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ కె. ఎ. అఖిలన్ రాష్ట్ర శాసనసభలో తెలియచేశారు.

పార్లమెంట్‌కు త్వరలో మధ్యంతరం ఎన్నికలు

రాజకీయ సంక్షోభం పరిష్కారానికి అవసరమని శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

మద్రాసు, జనవరి 27—

దేశంలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి పార్లమెంటుకు వెంటనే మధ్యంతరం ఎన్నికలు జరపాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తిచేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో ఉత్తర మద్రాసు జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఏదో ఒక పద్ధతుల ద్వారా అధికారాన్నిఅంటిపెట్టుకొని వుండడానికి ప్రధాని యత్నిస్తూన్నారని ఆయన ఆరోపించారు.

రాజకీయ సంక్షోభంవల్ల ఆర్థికాభివృద్ధికి అంతరాయం కలిగినదని,ప్రజలలోనైరాశ్యం ఏర్పడినదని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

అందువల్ల ఈ సంక్షోభాన్ని ఎన్నికల ద్వారా పరిష్కరించాలని, మధ్యంతరపు ఎన్నికలకు తమ పార్టి భయపడబోదని జవహర్‌లాల్ నెహ్రూ మరణించిన తర్వాత దేశానికి సరియైన నాయకత్వం కొరవడినదని ఆయన అన్నారు.

కొద్దిమంది అధికారదాహం గలవారు దేశాన్ని పెడత్రోవపట్టించి రాజకీయ సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

"ప్రజలు" విచ్ఛిన్నకర శక్తులకు చక్కటి గుణపాఠం బోధించాలని శ్రీ కామరాజ్ చెప్పారు.

ఇతర పార్టీల సహాయాన్ని కోరుతున్నందుకు ప్రతిపక్ష కాంగ్రెసును విమర్శిస్తున్న ప్రధానికి కాంగ్రెసును ఎప్పుడు వ్యతిరేకించే కమ్యూనిస్టుల, డి.ఎం.కె.ల మద్దతుతో పార్లమెంట్‌లో మెజారిటీని కాపాడుకొనడంలో తప్పుకానరాలేదని శ్రీ కామరాజ్ విమర్శించారు.

తనను బలపరచేవారు మాత్రమే రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా వుండాలని ప్రధాని కోరలేదని శ్రీ కామరాజ్ విమర్శించారు.

ప్రధాని ఇప్పుడు తప్పులు చేస్తున్నారని, అట్టి ప్రధానిని ప్రజలు సహించబోరని ఆయన హెచ్చరించారు.

మధ్యంతరం ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రజలు వివేకంతో ఓటు చేయగలరని తాను విశ్వసిస్తున్నట్టు ఆయన చెప్పారు.

దేశం సర్వనాశనం కాకుండా కాపాడడం ఈనాటి ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు.

ఈ దాత్వత నిర్వహణలో ప్రతిపక్ష కాంగ్రెసుకు ప్రజలు మద్దతు నివ్వాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర పంచాయతీ రాజ్ వ్యవస్థకు పథకం

ఆంధ్ర, మహారాష్ట్రపద్ధతులలోని అంశాలనుంచి రూపొందింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27— మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన పంచాయతీరాజ్ వ్యవస్థలో ఉత్కృష్టమైన అంశాలతో ఒక పథకం రూపొందించబడుతుందని ప్లానింగ్, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ నేడిక్కడ అన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తూ మహారాష్ట్రలో పంచాయతీరాజ్ వ్యవస్థను పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి ఆ ప్రాంతాలలో పర్యటించిన అనంతరం ఇటువంటి పథకాన్ని రూపొందించాలన్న అభిప్రాయం కలిగిందని, మహారాష్ట్ర వ్యవస్థలో మంచి అంశాలున్నాయని, అలాగే ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలలో కూడా అత్యంత మంచి అంశాలు కూడా కలవని శ్రీ అయ్యంగార్ వివరించారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సాధక బాధకాలగురించి ప్రస్తావిస్తూ వారి ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచవలసింది చాలా వున్నదని అయితే కడచిన మూడు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దుస్థితి పరిస్థితులను ఎదుర్కొన్నదని ప్రస్తుతం పరిస్థితులు మెరుగు పడుతున్నందువల్ల ఈ సంవత్సరంగాని వచ్చే ఏడాదికాని వారి పరిస్థితులను మెరుగు పరచడానికి కొంత సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

కడియం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ వి.వి. రామరాజు స్వాగత సెక్రటరీని ఆహ్వానిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల ఇబ్బందులను వివరించారు.

ఆకస్మికంగా శ్రీ జ్యోతిబసు ఢిల్లీ పయనం

కలకత్తా, జనవరి 27—పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు, మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి.సుందరయ్య నేడు అకస్మాత్తుగా విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ఈ రాత్రి వారు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరపగలరని మార్క్సిస్టు పార్టి ఎరిగినవి చెప్పారు

మార్క్సిస్టుపార్టి నాయకులు ప్రధాని ఇంటర్వ్యూను కోరినట్టు ఆ వర్గాలవారు తెలియచేశారు.

ఫ్రంట్‌లోని పార్టీల పరస్పర ఆరోపణల నిరోధానికిచర్యలు

బెంగాల్ ఐక్యసంఘటన సమావేశంలో నిర్ణయం

అపరిష్కృత సమస్యల పరిశీలనకు తిరిగి 30వ తేదీన సమావేశం కాగలదట

కలకత్తా, జనవరి 27—

యునైటెడ్ ఫ్రంటులోని మంత్రులు, పార్టీలు పరస్పరం దూషించుకోవడాన్ని ఆపివేయాలని పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోవున్న ఐక్యసంఘటన నేడిక్కడ సమావేశమై ఉన్నత స్థాయిలో నిర్ణయించింది.

ఫ్రంట్ అరు గంటలపాటు చర్చలు జరిపింది.

శ్రీ జ్యోతిబసు అధినంబోని హోం మంత్రిత్వ శాఖ గైకొన్న నిర్ణయాలలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారన్న ఆరోపణపై నిర్ణయం చేయడానికి వీలుగా ఆయన ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జికి వ్రాసిన లేఖను ప్రత్యుత్తరంఇవ్వడం వారం రోజుల వరకు ఆపివేయవలసిందని ముఖ్యమంత్రిని ఫ్రంట్ కోరింది.

తిరిగి ఈ నెల 30 వ తేదీన అపరిష్కృత సమస్యలను చర్చించడానికి సమావేశం కావాలని నిర్ణయించింది.

ఈ నెల 20 వ తేదీన అసెంబ్లీలో ముఖ్యమంత్రిపై కొందరు ప్రదర్శనులు దాడిచేయడాన్ని ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ సంఘటనను ఖండించడంలో లెజిస్లేటివ్ పార్టి సమష్టిగా వ్యవహరించక పోవడంపై విచారాన్ని వ్యక్తపరుస్తూ, మరొక తీర్మానాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు

పార్టీల మధ్య ఘర్షణలను అపివేయడానికి ఫ్రంట్ ఇంతసహిష్ణుత్వం చూపించింది.

కార్యక్రమాలను అమలుపరచాలన్న నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ మరొక తీర్మానాన్ని రూపొందించింది.

ఈ సమావేశానికి ఫ్రంటులోని 14 పార్టీలు హాజరైనాయి.

చర్చలు జరుగుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జి మధ్యలో నిష్క్రమించారు. తిరిగి తాను రాజీనామా చేస్తానని ఆయన చెప్పారు.

బిల్జ్ సేవాగిల్ పోరం ఏర్పాటుచేసిన ఒక బహిరంగసభలో . ఉపన్యసించడానికి ఆయన వెళ్ళిపోయారు.

అయితే, బంగ్లా కాంగ్రెసులోని ఇతర నాయకులు మాత్రం సమావేశం నుంచి నిష్క్రమించలేదు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జ

పద్మశ్రీ అక్కినేనికి మద్రాసులో ఘన సన్మానం

25 సంవత్సరాల సినీ జీవితం సంపూర్తి సందర్భంగా ఫిలిం జర్నలిస్టుల ఆధ్వర్యాన

మద్రాసు, జనవరి 27—

చలనచిత్ర జీవితంలో 25 సంవత్సరాలు సంపూర్తి గావించిన సందర్భంగా పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు నిన్న పలువురు నటీనటులు, ప్రముఖులు సన్మానం జరిపారు

ఈ సన్మానోత్సవాన్ని మద్రాస్ ఫిలిం జర్నలిస్టుల ఆధ్వర్యాన ఏర్పాటుచేశారు. భారత ఫిలిం ఫెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ సుందరలాల్ సహాతా అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ అక్కినేని మహోన్నత కళాకారుడని, ఉత్తమ నిర్మాత అని అభివర్ణించారు.

వద్మశ్రీ నాగేశ్వరరావుని అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీయుతులు కేవాడీ గణేశన్, ఎం. జి. రామచంద్రన్, దక్షిణ భారత ఫిలిం వాణీ జ్యమండలి అధ్యక్షులు శ్రీ ఎ.ఎల్ శ్రీనివాసన్, బుమారి జయలలిత, శ్రీమతి పద్మిని, పొట్లపెంటు సభ్యులు శ్రీ కె. జగ్గయ్య ప్రభృతులు వున్నారు.

కుమారి జయలలిత తమ ప్రసంగంలో శ్రీ నాగేశ్వరరావు సినీ జీవితం అత్యున్నతమైన వైశిష్ట్యాన్ని సంతరించుకొన్నదన్నారు. ఎన్నో మాన నటీనటులు పట్ల ఆయన వాత్సల్యాన్ని ప్రదర్శించేవారని, లక్షిలాది ప్రజలు ఆయనను శ్లాఘించారని ఆమె అన్నారు.

శ్రీ నాగేశ్వరరావు సినీ ప్రపంచం నుంచి తప్పుకోవాలని కోరినప్పటికి నిర్మాతలు, ప్రజలు అందుకు అంగీకరించరని ఆమె పేర్కొన్నారు.

తొలుత శ్రీపతి సావిత్రి, శ్రీ అక్కినేనికి బంగారు శాలువను బహూకరించారు. పలువురు నటీనటులు, నిర్మాతలు, థియేటర్ల యజమానులు ఆయనను పూలమాలలతో ముంచెత్తివేశారు.

ఆయనకు సమర్పించిన సన్మాన పత్రాలలో పద్మశ్రీ నాగేశ్వరరావును కవిగా, రచయితగా, పారిశ్రామికవేత్తగా కీర్తించారు.

ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ మంత్రి శ్రీ ఎ. వానుదేవరావు ప్రారంభోత్సవం చేశారు.

రాజకీయవాదులకు శ్రీ సి. వి. కె. రావు విజ్ఞప్తి

శాకినాడ, జనవరి 27— శాసనసభ్యులు శ్రీ సి. వి. కె. రావు ఇటీవల ఒక ప్రకటన చేస్తూ రాజకీయవాదులకు ఈ కింది విధంగా విజ్ఞప్తిచేశారు:

"రెండు కాంగ్రెసులు దేశంలో ప్రజల మధ్యకు వచ్చి ప్రచారం చేసికోడమంచిదే. కాని, వారి ప్రచారాలను ఒకరికొకరు విద్వేషంతోను, దౌర్జన్యాలతోను అపఖ్యాతిపాలు చేసుకోడం మంచికాదు.

"ఇటీవల రాజమండ్రిలో జరిగిన దౌర్జన్యం విచారకరం.

"కాంగ్రెసు ఏకంగావుండి పరిపాలించి నప్పుడు దేశాన్ని అధోగతికి తీసుకుపోయింది. ఇప్పుడు విడిపోయి వీధుల పాలయి దేశాన్ని ప్రజలను ఇంకా అపఖ్యాతిపాలు చేయడం మంచిది కాదు.

"దేశంలోని నిజాయితీ తగిలిన ప్రజాసేవకులు ఏకమై సోషలిజాన్ని ప్రబోధించడానికి ముందుకువచ్చి, ప్రజాసమైక్యతద్వారా సక్రమ వాతావరణాన్ని కలుగచేయవచ్చు."

చిత్తూరుజిల్లా కాంగ్రెసు మహాసభ

చిత్తూరు, జనవరి 27— ఇక్కడి కణ్ణన్ హైస్కూలు ఆవరణంలో 31 వ తేదీ ఉదయం 8-15 గంటలకు చిత్తూరు జిల్లా కాంగ్రెసు రాజకీయ మహాసభ జరుగుతుంది.

మహాసభను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు. రాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ బి. వి. గురుమూర్తి సభకు అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ ఎ. తిమ్మారెడ్డి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ఇతర నాయకులు సభలో పాల్గొంటారు.

సభను జయప్రదం చేయవలసినదిగా కార్యదర్శి శ్రీ పాటూరు రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

విశ్వహిందు పరిషత్తు ఆధ్వర్యాన సంస్కృతం పోస్టల్ ట్యూషన్

శ్రీ అనంతశయనం అయ్యంగారిచే ప్రారంభోత్సవం

బందరు, జనవరి 27 — ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ జీవన్మత్వాన్ని పునరుద్ధరించగల సాధనం విశ్వహిందు పరిషత్తు అని లోకసభ మాజీ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు.

మొన్న ఇక్కడ జరిగిన ఆంధ్ర రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్తు మహాసభలో పరిషత్తు చేపట్టిన సంస్కృతం పోస్టల్ ట్యూషన్ పథకం ప్రారంభోత్సవం చేశారు. సభకు పది వేల మంది ప్రజలు హాజరైనారు.

శ్రీ అయ్యంగార్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, సమాజంలో పెచ్చరిల్లుతున్న అహింసనీయ ధోరణులపట్ల తీవ్రాందోళన వ్యక్తంచేశారు. యువతరంలో జాతీయ స్వజనాత్మకశక్తి పెంపొందింపవలసిన ఆవశ్యకత గురించి ఆయన వక్కాణించారు.

హిందూహైస్కూలు ఆవరణలో జరిగిన ప్రారంభోత్సవ సభకు పరిషత్ ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రెసిడెంట్ శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించారు, రాష్ట్ర వ్యాప్తంగా మూడు వందలమంది ప్రతినిధులు హాజరైనారు.

దన ప్రోత్సాహంద్వారా, బెదరింపులద్వారా మతాంతీకరణను శ్రీ పురుషోత్తం తీవ్రంగా ఖండిస్తూ, ఈ మేరకు ప్రభుత్వం చట్టాన్ని రూపొందించాలని కోరారు.

అఖిల భారత విశ్వహిందూ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఆప్టేజీ పరిషత్తు లక్ష్యాలను, కార్యక్రమాలను వివరించారు.

కొత్త కార్యవర్గం ఎన్నిక

పరిషత్తు రాష్ట్ర శాఖకు ఈ కింది నూతన కార్యవర్గం ఎన్నికైంది

అధ్యక్షులు: శ్రీ జట్టావల్లభుల పురుషోత్తం. ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణ దుత్తాజీ. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎస్. నారాయణ, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కరెడ్ల సత్యనారాయణ, ప్రాంతీయ అర్గనైజర్లు: శ్రీయుతులు కల్లూరి భోగేశ్వర సోమయాజులు, పిల్లా రామారావు, కోశాధికారులు: శ్రీయుతులు ఎం. కె. గుప్తా, టి. లింగమూర్తి, సభ్యులు: శ్రీ యుతులు ఎస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్, (ఎం. పి.), రావా ఎ. రామచంద్రారెడ్డి, దివాకర్ల వెంకటావధాని, జోగప్ప, పి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, బి. హెచ్. విశ్వనాథం, ఈటుకూరి లక్ష్మీకాంతమ్మ.

అశ్వారావుపేట, జనవరి 27— ఇటీవల ఇక్కడ బలవర్ధకాహార పథకం కింద రు. 6,500 ల ఖర్చుతో నిర్మించిన రూపీ మహిళా మండలి భవనాన్ని ఖమ్మం జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి కె. వి. ఎస్. గౌడి ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడలో 21 వ రిపబ్లిక్ దినోత్సవం

పలు ప్రదేశాలలో జాతీయ పతాకావిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 27—

21 వ రిపబ్లిక్ దినోత్సవాన్ని పట్టణంలోని అధికార, అనధికార సంస్థలవారు వేడుకగా నిర్వహించారు. కూడలి స్థలాలను తోరణాలతో అలంకరించి జాతీయ పతాకాలను ఆవిష్కరించి, బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

నీటి కాంగ్రెసు కార్యాలయంలో జాతీయ నాయకుల ఛాయా చిత్రాలకు పూజలు పట్టారు.

నీటి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ రాజు కార్యదర్శి శ్రీ వై. వి. రాఘవరావునాయుడు, సహాయ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యులు శ్రీ బయన వీరలింగరావు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రభృతులు వివిధ మండల సంఘం కార్యాలయాలపై పతాకాలను ఆవిష్కరించారు.

విజయవాడ మునిసిపల్ కార్యాలయంపై చైర్మన్ డాక్టర్ గద్దే పూర్ణచంద్రరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

సబ్-కలెక్టర్ కార్యాలయంపై సబ్-కలెక్టరు, తాలూకాఫీసులపై తహసీల్దార్ శ్రీ శేర్మ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

పట్టణంలోని విద్యాసంస్థలపై జాతీయ పతాకాలను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

40 గ్యాలన్ల దొంగ అరకు పట్టివేత

తూర్పు గోదావరి జిల్లాలో ఎక్సైజ్‌శాఖ దాడులలో

విజయవాడ, జనవరి 27— గుంటూరు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. పార్థసారథి ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు పి. రత్నారావు, జె. సుబ్రహ్మణ్యం, మహమ్మద్ ఇబ్రహీమ్, రామచంద్రరావులతో కూడిన ప్రత్యేక బృందం కాకినాడ, పామర్రుకోట ప్రాంతాలలో దాడి చేసి సంబైగ్యాలన్ల దొంగ అరకు పానీయంతో కూడిన రెండెడ్ల బండిని, రెండు సైకిళ్లను స్వాధీనం చేసుకొన్నారు. దాదాపు 12 వందల గ్యాలన్ల పులియబెట్టిన బెల్లపు పానకాన్ని పారబోశారు.

ఈ సందర్భంగా ఎనిమిది మందిని అరెస్టు చేయడం జరిగింది. కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక వ్యతిరేక చర్యల అంతానికి బిల్లు

రాష్ట్ర మంత్రి శ్రీ జి. సంజీవరెడి వెల్లడి

భద్రాచలం, జనవరి 27—పారిశ్రామిక సంస్థలలో కార్మిక వ్యతిరేక చర్యలను అంతమొందించడానికి వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టనున్నది.

ఈ విషయాన్ని కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటిస్తూ, పారిశ్రామిక సంస్థలలో పాలక వర్గంలో కార్మిక ప్రాతినిధ్యానికి కూడా ఈ బిల్లు అవకాశం కల్పించగలదన్నారు.

జాతీయ కార్మిక మండలి తన నివేదికలో సూచించిన ప్రకారమే ఈబిల్లు రూపొందించబడుతుందని మంత్రి చెప్పారు.

కార్మికుల వ్యవహారాలలో మేనేజ్‌మెంట్ జోక్యాన్ని నిషేధిస్తూ తగు చట్టం రూపొందించబడాలని కమిషన్ సిఫార్సుచేసింది.

కల్చరల్ క్లబ్బు

పున్నమ్మకోట కల్చరల్ క్లబ్బు శ్రీ తేలుగుంట విశ్వనాథం పతాకాన్ని ప్రతిష్ఠించగా శ్రీ వై. ఆర్. శర్మ. హెచ్. సీతారామశర్మ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఎస్. వెంకారెడ్డి వందనసమర్పణ చేశారు.

విజయవాడ కాంగ్రెస్ కార్యకర్తల కమిటీ అధ్యక్షులు శ్రీ పోలిన చిన్నా కొత్తపేట చౌకీవద్ద కార్యాలయంపై పతాకావిష్కరణ గావించారు. మరి 50 ప్రదేశాలలో పతాకావిష్కరణ జరిగింది.

సారవకోట సమితి బడ్జెటులు

ఏకగ్రీవంగా ఆమోదం

సారవకోట, జనవరి 27— శ్రీకాకుళం జిల్లా సారవకోట సమితి సర్వసభ్య సమావేశం మొన్న పాతపట్నంలో సమితి ప్రెసిడెంట్ శ్రీ డి. రాజారావురెడ్డి అధ్యక్షత జరిగినది.

1970-71 బడ్జెట్టు అంచనాలు 1969-70 సవరణ బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించారు.

1970-71 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్టు అంచనాలు: వ్యవసాయం: రు 19,900 లు. పశుసంవర్ధన. రు. 67,080 రహదారులు రు64 వేలు. సమాజ వికాసం: 187 వేలు, సాంఘిక సంక్షేమం. రు 15100 లు, శ్రీ జనాభ్యుదయం: రు 3,500 లు చిన్ననీటి వనరులు: రు 30 వేలు ప్రాథమికవిద్య రెండులేలు, గ్రామీణ మంచినీటి సరఫరా. రు 15 వేలు.

మెజియాపుట్టి రెవిన్యూఫిర్కాను పరిపాలనా సౌలభ్యంకోసం కాశీబుగ్గ సబ్‌తాలూకాలో విలీనీకరణ ప్రతిపాదనను సర్వసభ్య సమావేశం త్రోసిపుచ్చినది.

1,400 గ్రాముల వంకాయ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 27—అడ్డతీగెలకు చెందిన రైతు శ్రీ కంచెర్ల వెంకట్రామయ్య 1,400 గ్రాముల తూకంగల వంకాయను పండించి, జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. మాలకొండయ్యకు బహూకరించారు.

మన్యప్రాంతంలో కూడా మంచి వ్యవసాయంచేసే రైతులు వుండడం విశేషమని రైతు శ్రీ వెంకట్రామయ్యను కలెక్టరు కొనియాడి, ఆయనకు యోగ్యతా పత్రాన్ని ఇచ్చారు.

1962 లో ఢిల్లీలో జరిగిన అఖిల భారత వ్యవసాయ ప్రదర్శన పోటీలలో కూడ శ్రీ వెంకట్రామయ్యకు పంగ, టమేటా పెద్ద సైజు పండించి నందుకు ప్రథమ బహుమతి లభించినది.

ఇప్పుడు ఈదేశీయ వంకాయను కృత్రిమ ఎరువులు వేయకుండా పెంట, పేడ మొదలయిన ఎరువులతోనే పండించానని శ్రీ వెంకట్రామయ్య తెలియజేశారు.

"కళాకారుడు సమాజాన్ని విస్మరించరాదు"

కోట పంచాయతీ సమితి సన్మాన సభలో పద్మశ్రీ ఎన్. టి. రామారావు అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, జనవరి 27—

కళ, సమాజం విడదీయరానివని, సంఘంలో అంతర్భాగమైన కళాకారుడు సమాజాన్ని విస్మరించరాదని మొన్న కోట పంచాయతీ సమితి సప్తమ రాత్రి ఉత్సవాలలో ప్రసంగిస్తూ పద్మశ్రీ ఎన్. టి. రామారావు పేర్కొన్నారు.

ఈ ఉద్దేశంతోనే అవసరమైన సమయాలలో కళాకారునిగా తన చేతనైనంత మేరకు సమాజానికి సేవ చేయడానికి యత్నించానని ఆయన చెప్పారు.

తనను ప్రస్తుత ఉన్నత స్థితికి తెచ్చిన సమాజానికి ఆయన తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కళా ప్రేమికులను, తనను ఘనంగా సన్మానించిన కోట పంచాయతీ సమితికి ఆయన ధన్యవాదాలర్పించారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షత న కోట సమితి అమలు జరిపిన పెక్కు అభ్యుదయ కార్యక్రమాలను శ్రీ రామారావు అభినందించారు.

తన తాజా తలనచిత్రం "తల్లా పెళ్లామా" గురించి ప్రస్తావిస్తూ, జాన్యత్వం తొలగి, సంపదతోను తుంతూగే సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే తనకు నమ్మకమున్నదని, ఈచిత్రంద్వారా ఆ సందేశాన్ని విస్తరింపజేయదలచానని పద్మశ్రీ ఎన్. టి. ఆర్. అన్నారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ సమాజానికి, కళా ప్రపంచానికి శ్రీ రామారావు చేసిన సేవలను బహుదా కీర్తించి కాశ్మీరులాలువను బహూకరించారు.

సభకు శాసన సభ్యులు శ్రీ బెజవాడ పాపిరెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాసులు రెడ్డి స్వాగతం పలికారు.

సహజ కవి శ్రీ మల్లెమాలు సుందర రామరెడ్డి, మద్రాసు ఫిలిం నిర్మాతలు, కౌముది పిక్చర్స్ ప్రభృతులు శ్రీ రామారావు నటన వైశిష్ట్యాన్ని శ్లాఘించారు.

ప్రముఖ నటి శ్రీమతి సావిత్రి, డైరెక్టరు శ్రీ పేకేటి శివరామ్, కళాకారుడు శ్రీ కోరాడ తిమ్మ చిన్నయ్య ప్రభృతులు ప్రసంగించారు.

గూడూరు, నెల్లూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, కోట అభిమాన సంఘాలు శ్రీ రామారావుకు మెమెంటోలు సమర్పించాయి.

సభకు నెల్లూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి దాదాపు ఇరవై వేలమంది ప్రజలు హాజరైనారు. మద్రాసు నుంచి వచ్చిన పలువురు అభిమానులు శ్రీ రామారావును సన్మానించి పుష్పమాలలతో ముంచెత్తివేశారు.

ఏజన్సీ ప్రాంతంలో మంత్రుల పర్యటన

అధికార కాంగ్రెసు విధానాల ప్రచారానికి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 27— భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల కొత్త కాంగ్రెసు తొలాయిలో చేసిన తీర్మానాలను ప్రజలకు వివరించి, ఆమె నాయకత్వానికి ప్రజల మద్దతును కోరేందుకు తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు 23 వ తేదీన అడ్డతీగెలను సందర్శించారు. అడ్డతీగెల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వడాల వీర్రాజు వారికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు, ఎం. ఎల్. సీ. శ్రీ పుండువిల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

శాసనసభ్యులు శ్రీ దోడి మల్లికార్జున మాట్లాడుతూ, గిరిజన, హరిజన, నిరిజన విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు మన్యప్రాంతం అభివృద్ధికి సహకరించవలెనని కోరారు.

శ్రీ సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జగ్గంపేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, మంత్రి శ్రీ రామలింగరాజు, "నిరర్థక భావాలతో పాతకుపోయి, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన నాయకులు కాంగ్రెసులో ఎంతో కాలం వుండలేక విడిపోయి, ప్రతిపక్షంగా నిలచి, దేశంపై దుష్ప్రచారానికి బయలుదేరారు,' అని ఆరోపించారు.

పంచాయతీ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తూ, దేశీయ సంపదలో నూటికి ఎనభై వంతులు దనవంతులుగు పెద్ద పెద్ద బ్యాంకులలో కేంద్రీకృతమై వున్నదని, దానిని శ్రీమతి ఇందిరా గాంధి సడలించారని అన్నారు.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజుకూడా సభలో ఉపన్యసించారు.

జగ్గంపేట పంచాయతీ సర్పంచ్ శ్రీ చెలికాని పేదవెంకట్రావు తొలుత మంత్రులకు స్వాగతం పలికి, సన్మాన పత్రాలను సమర్పించారు.

గోసాల, జనవరి 28— సుప్రసిద్ధ వైద్యులు శ్రీ కొల్లి రంగదాసు చౌదరి వజ్రోత్సవం చేయడానికి సంకల్పించినట్టు వచ్చేనెల ఒకటవతేదీ 12 గంటలకు గోసాల వద్ద శ్రీ రంగదాసు ప్రకృతి ఆశ్రమంలో కార్యక్రమం నిర్వహించడానికి అభిమానుల సమావేశం జరుగనున్నట్టు కన్వీనర్ శ్రీ వి. శివరామకృష్ణయ్య తెలియజేశారు.

ఆకాశవాణి

గురువారం, జనవరి 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 8-15 ఆంగ్లంలో వార్తలు 8-30 త్యాగరాజు, మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-30 నాదస్వరం, 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు' 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 బాలవిహార్ 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6-30 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు, 7-15 వంటసీమలు, 7-45 లలితసంగీతం 8-00 ఉభయకుశలోపరి, 8-15 రేడియో న్యూస్‌రీల్, 8-25 గానసుధ, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 లలితసంగీతం, 9-30 ఢిల్లీనుండిరిలే, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 సంస్కృతపాఠము, 7-45 గానసుధ, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 త్యాగరాజు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 పిల్లలకిష్టం, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ 1-50తెలుగులో వార్తలు,సా॥ 5-55 ప్రసార విశేషాలు, 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-[illegible]వ్యవసాయదారులకు 6-30 గ్రామలక్ష్మి 7-00 తెలుగులో వార్తలు, 7-15 ఉర్దూలో వార్తలు, 8-00 మీరుకోరిన పాటలు, 8-30 పరివయ పత్రం, 8-45 ఆనవర్త గేయాలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 సుబద్ధ సంగీత్, 9-30 త్యాగరాజనో అరాధత్సవం 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 త్యాగరాజ ఆరాధనోత్సవం, 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45 సుగంసంగీత్, మ॥ 2-00 శాస్త్రీయసంగీత్, 2-50 సుగంసంగీత్ రా॥ 8-15 రేడియో న్యూస్‌రీల్, 8-25 సుగంసంగీత్, 9-00 చిత్రపటాలే, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 11-00 జనగణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (7-20 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మింగళధ్వని 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం 7-30 వయోలిన్, 8-00 గీతమంజరి, 8-30 త్యాగరాజ, 10-55 ఆంగ్లంలో వార్తలు, 12-15 వాద్య సంగీతం, 1-30 చిత్రగానం,1-40 వాద్యగోష్ఠి, సా॥ 5-00 త్యాగరాజ, 6-00 విరామసంగీతం, 6-15 త్యాగరాజఆరాధనోత్సవం, 8-00చిత్రగానం, 8-30 వాద్యసంగీతం, 8-40ఈమాసపుపాట 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15త్యాగరాజ 10-30 ఆంగ్లంలోవార్తలు,11-00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211-3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళ, ధ్వని 7-00 తెలుగులో వార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-15 కార్యక్రమవివరణ, 6-30 మహిళా మండలి 7-00 తెలుగులో వార్తలు, 7-15 త్యాగరాజ ఆరాధనోత్సవం, రిలచ్చి నుండి రిలే, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 స్పోర్ట్‌లిట్ 10-30 త్యాగరాజ12-00 వాతావరణ సూచన జనగణమన ప్రసారసమాప్తి.

జలుబులు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు వాటిని ఎదుర్కొను విధములు

"అనాసిన్ ఎంతో సహాయంగ ఉంటుంది" అంటున్నారు నర్స్ ఏంజెలా ఫెర్నాండెస్

సంక్రమణ: జలుబులు, ఫ్లూ ఉన్న మనిషినుండి గాలిలో కొనిపోబడు విషపు పిటి (వైరస్) తుంపరులవల్ల జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగా ఈ వైరసులను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది అయితే, అతి ప్రయాస, లేక పోషణ లోపము వలన మీ శరీరము బలహీనమయి, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగిపోతుంది.

లక్షణాలు: తల బారము, తల నొప్పి, కారెడు ముక్కు జలుబుకు ప్రథమ చిహ్నాలు. సుమారు 18 నుండి 72 గంటల లోపున ముక్కులోనుండి చిక్కని, పసుపురంగు స్రవణము ఆరంభమవుతుంది.

కెమటపోయుట, లేక పడకుట సాధారణంగ ఫ్లూ వస్తుందని హెచ్చరించు లక్షణాలు. వీని తరువాత అలుపు, బలహీనత, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి, మాంద్యము తలనొప్పి,చలి రాగలవు. పొడి దగ్గు, లేక గొంతుకనొప్పికూడ ఉండవచ్చును.

కోలుకొనుట: సాధారణంగ, 2 లేక 3 రోజులలో మీరు కోలుకొంటారు. కొన్ని సమయాలలో, కోలుకొనుటకు ఇంక ఎక్కువ కాలం పట్టుతుంది.

చిక్కులు: వెంటనే నివారింపక పోతే, ఫ్లూ న్యుమోనియాకు, శ్వాస మార్గపు పై భాగములలో, చెవులలో, ఊపిరితిత్తులలో రోగ సంక్రమణకు దారి తీస్తుంది. ఫ్లూ వచ్చినా, సుమ్మరమైన జలుబు చేసినా మీ డాక్టరు దగ్గరకు వెళ్ళండి.

మాపు (ఇమ్యూనిటీ) లేదు: తగు శ్రద్ధ తీసుకొనని యెడల, జబ్బు మళ్ళీ ముమ్మరించే అవకాశము ఉన్నది. తరువాతి తాకుదలలు తీవ్రంగా ఉంటాయి.

మీరు ఏమి చేయవలెను:

1 మీ ఇంటిలో ఎవరికైనా సుమ్మరమైన జలుబు, ఫ్లూ ఉంటే, ఆతడు పడకలో ఉండి విశ్రాంతి తీసుకొనవలెను. పిల్లైనంతవరకు, ఆతడు ఇతరులనుండి వేరుగా ఉండవలెను. ఆతని బట్టలను—ముఖ్యంగా రుమాళ్లను, పసుపులను—ఆతడు కోలుకొన్న తరువాత క్రిమినాశక మందులో శుభ్రపరచవలెను.

2. గదులను గాలికి తెలివగా ఉంచండి.

3. రోజుకు కనీసం రెండు తడవలు ఆంటిసెప్టిక్ ద్రవములో, లేక, ఉప్పు నీళ్ళతో గొంతు కడుగుట ఉపయోగకరము.

4. పొంగబెట్టిన నీళ్ళనే త్రాగండి. వేరే పానీయములు కూడ, ముఖ్యంగా నారింజ లేక నిమ్మ రసము, ఎక్కువగా త్రాగండి. పుష్టికర ఆహారములను తినండి. ప్రయాస పడవద్దు. పిల్లైతే, అవసరంగా విశ్రాంతి తీసుకోండి.

అనాసిన్ మీకు సహాయం చేయగలదు:

అనాసిన్ జలుబులు, ఫ్లూలయొక్క నొప్పులను నివారించి, అసౌఖ్యతను తగ్గిస్తుంది. అనాసిన్ శక్తి గలది—ప్రపంచమంతటా డాక్టరు సిఫారసు చేయు నొప్పి నివారిణి అనాసిన్‌లో ఎక్కువగా ఉన్నది. అనాసిన్ నమ్మకమైనది—డాక్టరు ఇచ్చే మంచి మందువలె అది సంతులితము చేయబడిన సమ్మిశ్రణము. జలుబు, ఫ్లూలయొక్క మొదటి హెచ్చరిక లక్షణాలు కనబడగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో రోజులో నాలుగు సార్లు తీసుకోండి.

జలుబులు, ఫ్లూయొక్క నొప్పులు, బాధలనుండి శీఘ్రంగ నివారణ ఇచ్చు శక్తిగలది అనాసిన్, అంటున్నారు నర్స్ ఏంజెలా ఫెర్నాండెస్. "పైగా, పిల్లలకుకూడా అది ఎంతో నమ్మకమైనది," అని అంటున్నారు ఆమె.

శక్తిగల, నమ్మకమైన

అనాసిన్

భారతదేశంలో ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పి-నివారిణి

4 విధాలుగా పనిచేస్తుంది

Regd. User of TM Geoffrey Manners & Co., Ltd.

'నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'



ఇనుము, క్యాల్షియమ్ మరియు అయొడిన్ తత్వములను కూడా ఆతను పొందును. వీటికి అతడుకి ముఖ్యమైన ఖనిజములు మరియు 11 అత్యావశ్యకమైన విటమిన్లను పొందును ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబ్లెట్‌లో వుంటాయి!

విమ్‌గ్రాన్‌లో మంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి అత్యావశ్యకమైన అన్ని విటమిన్లు ఖనిజములు వున్నాయి. ఉదాహరణకు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములు వుండుట వలన, అతనికి దక్కిటి చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్లు మరియు ఎముకలు వున్నాయి.

ఇప్పుడు ● గుండ్రని ఆకారపు

ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు

MT SQUIBB® మోరారజీ కెమికల్స్

® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇంకార్పొరేటెడ్‌కా రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులకు చిహ్నము. దీని శ్రద్ధగల తయారీదారులు కేరళంలో ప్రేమలంలో ప్రైవేట్ లిమిటెడ్

Shilpi VIM 4/70 TEL

క్రీడాభిరామం

ఆస్ట్రేలియా జట్టుపై దక్షిణాఫ్రికా విజయం పొందే సూచన

మొదటి క్రికెట్ టెస్ట్‌లో

కేప్‌టౌన్, జనవరి 27— ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ నాల్గవ రోజు నిన్న ఆట ఆఖరుకు ఆస్ట్రేలియా జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది.

దీనితో 269 పరుగులు అధిక్యంలోవున్న దక్షిణాఫ్రికాకు విజయంలభించే సూచన కాన వస్తున్నది.

నిన్నటి ఆటలో ఆస్ట్రేలియా వికెట్లు నష్టానికి 130 పరుగులు స్కోరు చేసినప్పటికి ఆ తర్వాత ఆరు పరుగులకే త్వరితగతిన మూడు వికెట్లు కోల్పోయింది.

స్కిప్పర్‌బిల్‌లారీ 183 ని మి షా లు పోరాడి 83 పరుగులు సాధించారు. అయితే ఆయనకు మిడిల్‌ఆర్డర్ బ్యాట్స్‌మెన్ నుంచి తగినంత తోడ్పాటు లభించలేదు.

అంతకుముందు దక్షిణాఫ్రికా తన రెండవ ఇన్నింగ్స్‌లో 232 పరుగులకు అవుటయింది. నిన్న ఈ జట్టుకు చెందిన చివరి నాల్గు వికెట్లలో రెండింటిని పేస్ బౌలర్ అలన్ కానోలీ అవలీలగా పతనం గావించాడు.

స్కోరు వివరాలు.

దక్షిణాఫ్రికా, మొదటి ఇన్నింగ్స్: 382, ఆస్ట్రేలియా, మొదటి ఇన్నింగ్స్: 164, దక్షిణాఫ్రికా, రెండవ ఇన్నింగ్స్ (శనివారం స్కోరు: ఆరు వికెట్లకు 179)

రిచర్డ్స్ 32, గోడార్డ్ 17, బాథర్ (ఎల్. బి. డబ్ల్యు) 16, జి. పోలక్ 50, బార్లో 16, ఇర్విన్ 11, ప్రోక్టర్ 48, గామ్బ్లి 2, పి. పోలక్ 25, సేమర్ (నున్న), ఛవలియర్ (నున్న). నాటౌట్ ఎక్స్‌ట్రాలు: 7, మొత్తం: 232.

ఆస్ట్రేలియా, రెండవ ఇన్నింగ్స్: లారీ 83, స్టాక్‌పోల్ 29, థాపెల్ 13, వాల్టర్ 4, రెడ్‌పాత్ (నాటౌట్) 19, షెహాన్ 16, టాబర్ (నాటౌట్) 0.

మొత్తం అయిదు వికెట్లకు 1.81.

వికెట్ల పతనం: 1/75, 2/130

బరోడాపై బొంబాయి జట్టు గెలుపు

పశ్చిమ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో

బరోడా, జనవరి 27 నిన్న ఇక్కడ జరిగిన పశ్చిమ మండలం రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో బొంబాయి జట్టు ఇన్నింగ్స్ మువ్వయి పరుగుల తేడాతో బరోడాపై గెలుపు సాధించింది.

ఈ మ్యాచ్ ఫలితంగా బొంబాయి గరిష్ట సంఖ్యలో రెండ్రెండు పాయింట్లు సంపాదించింది. ఇందులో ఎనిమిది పాయింట్లు ఘన విజయానికి, వేగవంతంగా స్కోరు చేసినందుకు బోనస్‌గాఒకపాయింటులభించాయి.

3/131, 4/136, 5/161.

బౌలింగ్: ప్రోక్టర్: 9-2-27-2, పి. పోలర్: 11-8-11-0, గొడార్డ్: 22-4-58-1, సేయర్: 19-6-40-1, ఛవలియర్: 21-7-37-1, రిచర్డ్స్: 1-1-0-0

తెలంగాణా కాంగ్రెస్ లెజిస్లేటర్ల నిర్ణయం

పి. ఎస్. పి., ఎస్.ఎస్. పి. నాయకుల హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27— తెలంగాణాకు చెందిన కొంతమంది కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రతిపక్షంలో కూర్చొనడానికి నిర్ణయించుకోవడంపట్ల ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ బిద్రి విఠల్‌పిట్టి, పి.ఎస్.పి. నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి ఒక సంయుక్త ప్రకటనలో తమ హర్షాన్ని వెలిబుచ్చారు. అనంతరం మొత్తంగా తెగతెంపులు చేసుకోవలసిందని వారిని ఆ ప్రకటనలో కోరారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిల రెండింటిలోను అడ్డంకిగా ఉన్నది కాంగ్రెసు సంస్థేనని వారికి తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా కావాలని కోరే తెలంగాణా శాసనసభ్యులు తెలంగాణా ప్రజా సమితి గ్రూపుగా కూర్చోవాలని వారు ఆ ప్రకటనలో సూచించారు.

అధికారపక్ష కాంగ్రెస్ దినపత్రిక వ్యవహారం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, జనవరి 27— అధికార కాంగ్రెస్ నుంచి విడిపోయి, శ్రీ జి. సి కొండయ్య ప్రతిపక్షం కాంగ్రెస్‌లోనే ఉండిపోవడానికి నిర్ణయించుకుని, అధికార పక్ష కాంగ్రెస్ ఏర్పాటుచేసే దిన పత్రిక సంపాదకత్వానికి నెల రోజుల క్రితం రాజీనామా యిచ్చినప్పటికి, ఇంతవరకు ఆ పత్రికకైన సంపాదకుడుగా ఆయన పేరే వరుసతూడుంది.

అధికారపక్షం వారికి, పత్రికకు సంపాదకుడు ఇంతవరకు దొరకలేదని తెలుస్తున్నది.

ఈ విషయమై అధికారపక్ష కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ నరసిమా రావు విచారించగా ఒకటి, రెండు రోజులలో కొత్త సంపాదకుణ్ణి నియమించే విషయంపై నిర్ణయం తీసుకోవడం జరుగుటందని తెలియజేశారు.

గౌహతిలో అత్యంత వైభవోపేతంగా రిపబ్లిక్ ఉత్సవాలు జరిగాయి. పరిశ్రమల మంత్రి శ్రీ విశ్వదేవ్‌శర్మ గౌరవ వందనం స్వీకరించారు.

కావలెను

సి. ఐ. కుట్టుమెషిన్ స్టాండులు

ఉషా కుట్టుమెషీనులకు కాస్ట్ ఐరన్ స్టాండులు కొనుగోలుచేయగలము. లాంగ్‌టర్మ్ పద్ధతి పై ప్రతినెలా మాకు 1000 స్టాండులు కావలెను.

పూర్తియైన ప్రతి స్టాండు కాస్టింగ్ బరువు 22 కిలోలు వుండాలి పూర్తిగా ఏనిషేచేసి, అమ్మకమునకు సిద్ధముగా ఆనగా స్ప్రే ఎనామిలింగ్‌తో పెయింట్. మా స్పెసిఫికేషన్స్ ప్రకారం వదీ అపెండిక్సు మరియు చెక్కపెడైలర్ ప్యాకింగ్ చేసిన స్టాండులు సప్లయిచేయాలి.

ఈ సప్లయిలు చేయుటకు వీలు. సామర్థ్యము గల హెండ్రిలు/ఇతరులు

ఇంజనీరింగ్ అడ్వయిజరు, ది జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., 1, డూండేవాలెన్ ఎస్టేటు, న్యూఢిల్లీ-55 కు వ్రాయండి.

జే ఇంజనీరింగ్



నూతన చిహ్నం—నవ శకం

60 సంవత్సరాల క్రితం ఐటిసి ఇండియాలో పొగాకు పరిశ్రమకు పునాది వేసింది. ఐటిసి చరిత్రయే భారతీయ పొగాకు పరిశ్రమ చరిత్ర.

వర్జీనియా పొగాకును పండించడం, దానిని మన దేశపు ఎగుమతులలో ఒక ముఖ్యాంశముగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన ఉత్పత్తులను సాగించడం, గ్రామీణ ప్రాంతానికి వ్యాపారాన్ని విస్తరింప చేయడం, అను వంశీక పరిశ్రమలను వృద్ధి చేయడం, ఆత్మవిశ్వాసాన్ని చేకూర్చి స్వయం సమృద్ధిని సాధించడం—ఇదే ఈ పరిశ్రమ చరిత్ర

ఐటిసి గతంలో సాధించిన అత్యుత్తమ అంశాలను భవిష్యత్తుకు అందచేస్తుంది

ఈ నూతన చిహ్నం ఈ పరిశ్రమలో మా నాయకత్వానికీ, కొనుగోలుదారు వెచ్చించే డబ్బుకు సరియైన విలువను అందచేయడంలోనూ, సరుకు నాణ్యత పెంచడానికి నూతన శాస్త్ర పద్ధతులు అందించడంలోనూ, శాస్త్ర పరిశోధన ద్వారా పరిశ్రమను వృద్ధిపరచడంలోనూ, ముందంజ వేయడానికి అధునాతన పద్ధతులపై ఇతోధిక ప్రమాణాలను సాధించడంలోనూ మా దృఢ సంకల్పానికి ప్రతిబింబమే ఈ చిహ్నం

ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

నాటి చరిత్రకారులే - నేటి నాయకులు 1910 - 1970

మ్యూరియేట్ పొటాష్ 60% K

సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు

మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది

పరి నాట్లకు ముందు

మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా + అమ్మోనియం ఫాస్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతనూ, 6 వారాల తర్వాతనూ మొత్తం 35–40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బరువైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.





దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15 % పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు

ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నెం 1633 సికింద్రాబాదు

Printed and Published by [illegible] at Andhra Printers Ltd. Vijayawada
Editor Narla Venkateswara Rao.